

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 257 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 13, ఆగస్టు 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# అట్టడుగు వర్గాలకు.. ఆపద్బాంధవుడు



ఖబర్దార్ వికలాంగుల జోలికి వస్తే ఊరుకునేది లేదు

దివ్యాంగులను చిన్నచూపు చూసిన ప్రభుత్వాలు దిక్కు లేకుండా పోయాయి

కష్టకాలంలో ప్రజలకు అందుబాటులో ఉండే ఏకైక ఉద్యమ నేత మాన్యశ్రీ మందకృష్ణ

ప్రజాస్వామ్య ఉద్యమాలను ప్రాణత్యాగంతో భావిస్తారు

గుండె జబ్బున పడిన పేద చిన్నారుల బిడ్డలకు ఆసరా తెప్పించాడు

పోరాటాలతోనే ప్రాణాలు కాపాడుతున్నాడు

రాజకీయాలకు అతీతంగా ఉద్యమ నేపాధ్యాన్ని కొనసాగిస్తున్నారు

సంక్షేమ పథకాల హామీల నెరవేర్పులో కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారు

రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

ప్రజా సంక్షేమాలను పక్కనపెట్టి పనికిరాని విద్వేషాలను పెంచుకుంటున్నారు

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రజాస్వామ్య ఉద్యమాలను ప్రజలకు అంకితం చేయడంలో నేటి సమాజంలో మేటి ఉద్యమకారునిగా పేరుగాంచుతున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పేదలకు ఆపద్బాంధవుల్లా నిలుస్తున్నారని డాక్టర్ బరిగెల శివ కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమవుతుందని మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ రాష్ట్రమంతా సుడిగాలి పర్యటన చేస్తూ అన్ని నియోజకవర్గాలలో ప్రజల అభిప్రాయాలను ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను స్వయంగా తెలుసుకుంటూ ఎంత శాతం మీద ప్రజలకు ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూర్చబడుతుందో ఆరా తీస్తున్నారన్నారు. నిరుద్యోగులను ఆదుకోవడంలో ప్రభుత్వం వెనుకబాటుతనాన్ని ప్రదర్శిస్తున్నారని పద్మశ్రీ మందకృష్ణ విమర్శలతో ఏకీభవిస్తున్నారన్నారు. ఉద్యోగ క్యాలెండర్ యాడబాయెనంటూ నిరుద్యోగుల గోడును పట్టించుకోని ప్రభుత్వాన్ని వివరంగా విమర్శించారు. కేవలం సీఎం రేవంత్ రెడ్డి మూడు ప్రధాన శాఖలను తన దగ్గర పెట్టుకొని ప్రభుత్వ అధికారులకు ప్రజలకు శాఖల వారీగా ఉద్యోగులకు సరైన రీతిలో అందుబాటులో లేకుండా పోతుండడం వల్ల ప్రతి ప్రధాన మూడు శాఖలు అంతంత మాత్రమే

- మిగతా 2లో..





డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



## రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలి

### అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్‌రెడ్డి



జై భీమ్‌న్యూస్, హైదరాబాద్

సింగపూర్ వంటి దేశాల్లో 30 ఎకరాల్లోనే నైట్ సఫారీలు ఉన్నాయని, మనకు భారీ విస్తీర్ణాల్లో అటవీ ప్రాంతాలు.. అందులోనే నదులు, జలపాతాలు ఉన్నందున ఆ వనరులను సద్వినియోగం చేసే ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అటవీ శాఖపై కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐ.సి.సి.సి)లో మంత్రి కొండా సురేఖతో కలిసి ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులున్నా తెలంగాణ వాసులు ఇతర రాష్ట్రాల్లోని బందీపూర్, తడోబా వంటి ప్రాంతాలకు పులుల సందర్శనకు వెళుతున్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు సందర్శకుల సంఖ్య

- మిగతా 2లో..

## గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి

ఆపాలంటూ హైకోర్టులో పిటిషన్

ప్రభుత్వానికి కోర్టు నోటీసులు

2



## ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్ కేసుల పరిష్కారం

ఎనిమీ ప్రాపర్టీ ఆస్తులు గుర్తించి తగు చర్యలు

ఉన్నతాధికారులతో సమీక్షించిన కేంద్రమంత్రి బండి సంజయ్

2



## పులివెందులలో ముగిసిన పోలింగ్

ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా పోలీసుల చర్యలు

పులివెందుల,ఆగస్ట్ 12(ఆర్ఎన్ఎ):

వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు క్యూలైన్లలో ఉన్నవారిని ఓటు– హక్కు వినియోగించు కునేందుకు అధికారులు అనుమతించారు. రెండు చోట్లా 11 మంది చొప్పున అభ్యర్థులు బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో ప్రధాన పోరు తెదేపా, వైకాపా మధ్యే జరిగింది. పులివెందులలో తెదేపా అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి, వైకాపా అభ్యర్థి హేమంత్‌రెడ్డి.. ఒంటిమిట్టలో ముద్దు కృష్ణారెడ్డి (తెదేపా), ఇరగం రెడ్డి (వైకాపా) తలపడ్డారు. పులివెందులలో 15, ఒంటిమిట్టలో 30 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ నిర్వహించారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. ఇదిలావుంటే పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయని తెదేపా ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అన్నారు. జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పులివెందులలో అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు వేశారని చెప్పారు. వైకాపా పాలనలో స్వేచ్ఛగా ఎన్నికలు జరిగిన దాఖలాలు లేవన్నారు. పులివెందుల, ఒంటిమిట్టలో 11 నామినేషన్‌లు వచ్చాయని, వైకాపాకి 11 లక్కీ నంబర్ అని వ్యాఖ్యానించారు.



## తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం

72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం

కరెంట్, మంచినీటి ఇబ్బంది రాకుండా చర్యలు

ఉద్యోగులకు మూడురోజుల పాటు సెలవులు రద్దు

అధికారులు, కలెక్టర్లతో సిఎం రేవంత సమీక్ష



# అట్టడుగు వర్గాలకు ఆపద్బాంధవుడు

మొదటి పేజీ తరువాయి

పనిచేస్తున్నాయన్నారు.పూర్తి హక్కులతో కూడిన సొంత మంత్రి ఉంటే ఆయా సమస్యల పరిష్కారం సులువుగా జరిగించబడుతుందన్నారు. సీఎంకు బందోబస్తు ఎక్కువగా ఉండటంతో మితిమీరిన పని ఒత్తిడితో దేశ రాజకీయాలను ప్రభావితం చేసే పనిలో నిమగ్నమై ఉంటుండగా రాష్ట్రంలో ప్రధాన మూడు శాఖలు మూడు శాఖల అధికారులు అనుకున్న రీతిలో పనిచేయలేకపోతున్నారన్నారుఅనుకున్న లక్ష్యాలను ఛేదించడంలో మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఎప్పుడు ముందుండి పోరాడే తత్వం కలిగి ఉంటారన్నారు.ఎస్సీ వర్గీకరణ అమలు పూర్తి అవ్వగానే ఎన్నో సంవత్సరాలుగా వికలాంగుల సంక్షేమాల కోసం ఉద్యమాలను కొనసాగించడం మందకృష్ణ నేడు వికలాంగులకు జరుగుతున్న తీవ్రమైన అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని దివ్యాంగుల సంక్షేమం కోసం దూరదృష్టితో ముందుకు వచ్చి మరో చరిత్రను తిరగరాసే ఉద్యమాన్ని స్థాపించడం గొప్పతనంగా భావించాలన్నారు.నేటి సమాజంలో దివ్యాంగుల, వితంతులు, వయవృద్ధులు పట్ల చిన్నచూపు చూస్తూ అవమాన పరుస్తూ మానసిక భౌతిక దాడులు చేస్తున్నటువంటి మిత్రులారా అధికారులారా ఖబర్దార్ అంటూ హెచ్చరించారు.దివ్యాంగుల జోలికి వచ్చిన దివ్యాంగులను మానసికంగా వేధించిన దివ్యాంగులపై దాడులు చేసిన ప్రతిదాడులు కఠినాతి కఠినంగా ఉంటాయన్న సంగతిని ఎవరు మర్చిపోకూడదన్నారు.11 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులకు పూర్తిగా అన్యాయం జరుగుతుందని వాళ్లను కంటికి రెప్పలా కాపాడుతూ ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.నోటి మాటతో హామీలు ఇవ్వడం మాటికే ప్రభుత్వం బాధ్యతగా వహిస్తూ దివ్యాంగుల సంక్షేమం అమలుపరచడంలో ఎక్కడలేని అలసత్వాన్ని ప్రదర్శిస్తూ దివ్యాంగులకు రావలసిన రాయితీలను పెన్షన్లను సంక్షేమ ఏర్పాటును పూర్తిగా విడమరచి రాజకీయాలకు ఉద్యోగాలకు నామినేటెడ్ పదవులకు దూరం చేస్తూ ప్రత్యక్షంగా దివ్యాంగులను దెబ్బ కొడుతున్నారన్నారు.దేశవ్యాప్తంగా ఇచ్చిన మాటకు కట్టుబడి మోసగించకుండా నిక్కార్స్ గా నిలబడి మాట నిలబెట్టుకునే వ్యక్తులలో దివ్యాంగులు వందకు వందశాతం ముందుండి కట్టుబడి ఉంటారన్నారు.వృద్ధాప్య వితంతు వికలాంగులకు కొండంత అండగా నిలవడంలో మందకృష్ణ లాంటి ఉద్యమ నేత తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేయగల సమర్థవంతమైన ఉద్యమ నాయకులన్నారు.దళిత సామాజిక వర్గాలను ప్రభావితం చేస్తున్న ఉద్యమ నేతగా మహోన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి తో పోరాటాలు చేసి తనను ఇప్పించి పేద పిల్లల గుండె జబ్బులకు ప్రభుత్వమే వైద్య చికిత్సలు ఏర్పాటు చేసే ఉద్యమాలను స్థిరంగా స్థాపించారన్నారు.హైదరాబాదులో హైడ్రా మినహా ఏ ప్రభుత్వ కార్యాలయం సక్రమంగా పనిచేయడం లేదన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీల నెరవేర్పులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైనదని ఊర ప్రజలు పద్మశ్రీ మందకృష్ణకు సమాచారం చేరవేస్తుండడం కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిపోతుందన్నారు. రాజకీయ ఉద్వేశాలను రాజకీయ వైరుధ్యాలను పెంచుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని నేతలే ఒకరిపై ఒకరు అవాకులు చవాకులు మాట్లాడుకుంటూ రాజకీయాలను పక్కదారి పట్టిస్తూ ప్రజాసంక్షేమాన్ని అడ్డుపడుతున్నారన్నారు.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన నియోజకవర్గంలో అట్టడుగు పేద వర్గాలకు ఉన్నతమైన సేవలు చేస్తున్నారని నియోజకవర్గ ప్రజలు ఆనందాలు అభినందనలు వ్యక్తం చేస్తున్నప్పటికిని తనకు మంత్రి పదవి ఇస్తామని ప్రమాణ పూర్వకంగా హామీ ఇచ్చి మోసం చేస్తున్నారన్నారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలు బంధించబడ్డాయని ప్రజా సంక్షేమ ఉద్యమాలు విడనాడ పడ్డాయని ప్రజలకు రక్షణ కురబడుతుందని ప్రజాస్వామ్య విలువలు దిగజారిపోతున్నామని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఏ నియోజకవర్గంలో చూసిన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం అలసత్వాన్ని ప్రదర్శించడం వల్ల నెమ్మది నెమ్మదిగా నాయకులపై నమ్మకం కోల్పోతూ ప్రభుత్వంపై వ్యతిరేకతను పెంచుకుంటున్నారన్నారు. ప్రజలకు కష్టమొచ్చిన ప్రజలకు ఆపద వచ్చిన ప్రజలకు ఇబ్బందులు వచ్చిన,కంటతడి పెట్టుకునే బాధలు కలిగిన నేనున్నానంటూ గుండె ధైర్యం చెప్పి ప్రజల పక్షాన పోరాటం చేసే సమర్ధవంతమైన నాయకునిగా మందకృష్ణ మాదిగ ప్రభుత్వాలతో పోరాటం చేయడంలో ఎక్కడ వెనుకడుగు వేయడన్నారు.ఇక్కడైతే అణచివేత ప్రారంభమై అధికమవుతుందో అక్కడ ప్రజా ఉద్యమాలు విద్యార్థి ఉద్యమాలు నిరుద్యోగ ఉద్యమాలు మేధావి ఉద్యమాలు ఉద్యోగ సంఘాల ఉద్యమాలతో పాటు అన్ని రకాల ఉద్యమాలు ప్రారంభించబడతాయని అలాంటి ఉద్యమాలకు ఉద్యమ స్థాయి నాయకునిగా మందకృష్ణ మాదిగ ప్రాతినిధ్యం వహించగలరు సమర్ధవంతమైన క్రియాశీలక పాత్ర పోషించగలరన్నారు.ప్రభుత్వాలు మంచి చేసినప్పుడు మెచ్చుకోవడం ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు మగ్గుచూపుతున్నప్పుడు విమర్శిస్తూ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడం ఉద్యమకారుని ముఖ్య లక్షణం అన్నారు.ప్రజా సొమ్మును దుర్వినియోగ పరచడంలో ప్రభుత్వ పెద్దలు ప్రభుత్వ నాయకులు ప్రభుత్వ అధికారులు ఎక్కడికక్కడే తీవ్రంగా ఖర్చు చేస్తూ రాజుల (ప్రజల)సొమ్మును రాళ్లపాలు (వ్యాపారస్తుల)చేస్తున్నారన్నారు.మంచిని పెంచి చెడును తుంచే ప్రయత్నంలో ప్రభుత్వాలు పేద ప్రజల పక్షాన నిలబడాలి గాని వ్యాపారస్తుల పక్కన అధికారస్తుల పక్కన రాజకీయ ముఖ్య నేతలైన రాజకీయ నాయకుల పక్కన నిలబడాల్సి వస్తుందన్నారు.దివ్యాంగుల కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేయబోతున్న పోరాట ఫలితం భారతదేశంలో మరో చరిత్రను సృష్టిస్తుందని విశ్వాసం ప్రకటించారు.శారీరకంగా బలహీనులైన దివ్యాంగులను దిబ్బ కొట్టాలని చూస్తే బలవంతులైన మందకృష్ణ లాంటి సవ్యాంగులు ఉద్యమాలను తలపెడుతూ దివ్యాంగులకు సహకారంగా నిలబడగలరని ఆశాభావం వ్యక్తపరిచారు.ప్రజా సంక్షేమాలను అమలుపరచలేని ప్రభుత్వాలు తక్షణం దిగిపోవాలన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాల పట్ల ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు.దివ్యాంగులకు న్యాయం జరిగేంత వరకు ముందుండి పోరాటం చేస్తున్న అందులకు వివేక సమాజం తరఫున మరొక సారి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.దివ్యాంగుల మలిదశ ఉద్యమాన్ని స్థాపించ కొనసాగిస్తున్న జై భీమ్ సంస్థ ఎంతో గర్వంతో కూడిన అనుభూతిని సాధిస్తుందన్నారు.దివ్యాంగులతో పాటు ప్రజాసంక్షేమలు అమలుపట్ల ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధపడుతున్న ప్రజలకు అండదండలు అందిస్తామని ప్రత్యేకంగా తెలిపారు.

# తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం

**ల72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం**
**కరెంట్, మంచినీటి ఇబ్బంది రాకుండా చర్యలు**
**ఉద్యోగులకు మూడురోజుల పాటు సెలవులు రద్దు**
**అధికారులు, కలెక్టర్లతో సిఎం రేవంత సమీక్ష**

**హైదరాబాద్,ఆగస్ట్ 12(ఆర్ఎన్ఎ):**

తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలపై 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం.. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫర్స్ అందుబాటు లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కూల్స్, కాలేజీలు, ఐటీ- సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు ముందే సిబ్బందిని తరలించాలని అన్నారు.ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు- చేయాలని రేవంత్ అన్నారు. వైద్యులు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. భారీ వర్షాలు, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను నియమించాలని అన్నారు.

# ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్ కేసుల పరిష్కారం

**ఎనిమీ ప్రాపర్టీ ఆస్తులు గుర్తించి తగు చర్యలు**
**ఉన్నతాధికారులతో సమీక్షించిన కేంద్రమంత్రి బండి సంజయ్**

**న్యూఢిల్లీ,ఆగస్ట్ 12(ఆర్ఎన్ఎ) :**

నెలాఖరులోపు స్వాతంత్ర్య సమరయోధుల పింఛను కేసులను పరిష్కరిం చాలని అధికారులను కేంద్రమంత్రి బండి సంజయ్ ఆదేశించారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన.. దీనిపై తక్షణమే సర్వే చేయాలని ఆదేశించారు. దేశవ్యాప్తంగా 12,800 ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయని కేంద్రమంత్రికి అధికారులు తెలిపారు. 600కుపైగా ప్రాపర్టీస్ వేలందశలో ఉన్నాయని వివరించారు. వేలం వేసిన ఆస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.107 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. పెండింగ్ ఫైళ్లను వేగంగా క్లియర్ చేసిన అధికారులను కేంద్రమంత్రి అభినందించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కార్యాలయంలో పునరావాస విభాగంసీనియర్ అధికారులు, ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్ష అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్లు, శత్రు ఆస్తుల ఆర్థికీకరణ, శరణార్థుల పునరావాసలపై అధికారులు కేంద్ర మంత్రికి సమగ్ర నివేదిక అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ కేసులను ఈ నెలాఖరులోపు పరిష్కరించాలని బండి సంజయ్ అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా 12,800 ఎనిమీ ఆస్తులున్నాయని అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వివరించారు. 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయని తెలిపారు. ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించి, ఎనిమీ ఆస్తులపై తక్షణమే సర్వే చేయించాలని ఆయన అధికారులకు సూచించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఎనిమీ ప్రాపర్టీస్ సమస్యలను పరిష్కరించేందుకు సర్వేను వేగవంతం చేయాలని ఆయన చెప్పుకొచ్చారు.

# గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి

**ఆపాలంటూ హైకోర్టులో పిటిషన్**
**ప్రభుత్వానికి కోర్టు నోటీసులు**


**హైదరాబాద్,ఆగస్ట్ 12(ఆర్ఎన్ఎ): గోషామహల్** స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం సరికాదంటూ ఓ వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. గోషామహల్ స్టేడియంలో కొత్త భవనం నిర్మించి ఉస్మానియా ఆస్పత్రిని అక్కడికి తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రాము అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. స్టేడియానికి చెందిన స్థలాన్ని ఆస్పత్రి కోసం బదలాయిస్తూ తీసుకున్న నిర్ణయం ఏకపక్షమని, పట్టణ ప్రాంతాల అభివృద్ధి చట్టాలకు విరుద్ధమని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆ స్టేడియంలో పాఠశాల ఉందని, విద్యార్థులకు చెందిన ఆటస్థలంలో ఆస్పత్రి నిర్మాణం సరికాదన్నారు. ప్రస్తుతం మైదానం కూల్చివేత పనులు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ఇతర పాఠశాలల్లో సర్దుబాటు- చేసినట్లు- అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. పేదలకు వైద్య సదుపాయం అందించడానికే ఆస్పత్రి నిర్మాణం జరుగుతోందన్నారు. ఎంత స్థలంలో నిర్మాణం చేపడుతున్నారని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ఎంత స్థలంలో కడుతున్నాం.. ఎంత ఖాళీ స్థలం ఉంటుంది తదితర పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయడానికి గడువు కావాలని ఏజీ కోరారు. దీనికి అనుమతిస్తూ విచారణను సెప్టెంబర్ 26కు వాయిదా వేసింది. ఆలోగా ఆస్పత్రి తరలింపునకు సంబంధించి పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

# రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలి

మొదటి పేజీ తరువాయి

పెంచేలా సౌకర్యాలు కల్పించాలి. అటవీ, రెవెన్యూ శాఖల మధ్య భూ వివాదాల పరిష్కారానికి కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి సంయుక్త సర్వే చేపట్టాలి. వరంగల్ కాకతీయ జూ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో పెద్ద నగరమైన వరంగల్‌లో జూ ను ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలి. అటవీ జంతువుల దాడిలో మృతిచెందిన లేదా గాయపడిన వారికి, పశువులు, పెంపుడు జంతువులు కోల్పోయిన వారికి తక్షణమే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి. అందుకు సీఎంఆర్ఎఫ్ నుంచి అవసరమైన మేరకు నిధులు వినియోగించుకోవాలి. అటవీ శాఖ పరిధిలో చేపడుతున్న రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతుల విషయంలో అటవీ శాఖ, ఆయా పనులు చేపడుతున్న శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నుంచి అనుమతులను సాధ్యమైనంత త్వరగా సాధించాలి. అడవుల్లో వన్య ప్రాణుల సంరక్షణ, వాటి కదలికలను గమనించేందుకు ఏర్పాటు చేసిన కెమెరాలన్నింటిని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలి. అటవీ శాఖలో అధికారుల కొరతను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రానికి తగిన సంఖ్యలో ఐఎఫ్ఎస్ అధికారుల కేటాయింపుపై కేంద్రంతో సంప్రదించాలి. అటవీ శాఖలో ప్రమోషన్లు, ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేయాలి. శాఖలో ఉత్తమ పని తీరు కనబరిచే వారికి అవార్డులను ఇచ్చే ప్రక్రియను పునరుద్ధరించాలి. ఈ సమావేశంలో అటవీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మాదిగ ఋషుల సమ్మేళనానికి మద్దతు ఇవ్వాలని ఆది పురుష ధర్మ సమాజం విజ్ఞప్తి



**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

మాదిగ ఋషుల సమ్మేళనానికి అన్ని రాజకీయ పార్టీల మద్దతు అవసరమని ఆది పురుష ధర్మ సమాజం రాష్ట్ర కమిటీ నాయకులు తెలిపారు.ఈ మేరకు వారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు గారిని కలసి సన్మానించి, విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమాజం నాయకులు మాట్లాడుతూ, ధర్మ సమాజం నిర్ణయించిన "మాదిగ హిమాలయ ఋషుల సమ్మేళనం" లో జాంబావ మహర్షి బహుముఖ విజ్ఞాన ప్రదర్శన,సృష్టి నిర్మాణంలో వారి పాత్రపై విశ్లేషణ జరుగుతుందని చెప్పారు. అలాగే ఆది పురుష ధర్మ సమాజం లక్ష్యాలు,మాదిగల సామాజిక, ఆర్థిక, రాజకీయ పరివర్తన అవసరాన్ని వివరించారు. సమ్మేళనంలో ఆది పురుషుడు ఆది ధర్మం గ్రంథ ఆవిష్కరణ, మాదిగ ఋషులు, నాగసన్యాసులు,హిమాలయ యోగులు, సాదుసంతుల పాల్గొనడం విశేషమని తెలిపారు. ఈ మహాసమ్మేళనానికి అన్ని వర్గాల మద్దతు ఇవ్వాలని రామచంద్రరావు గారిని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు బోసుపల్లి ప్రతాప్, కార్యదర్శులు బాలకృష్ణ, రవీంద్రనాథ్, ప్రధాన ప్రచారకర్త ప్రొఫెసర్ ఏకు తిరుపతి పాల్గొని, రామచంద్రరావు గారికి సన్మానం చేశారు.

# 150 ఏళ్ల మర్రిచెట్టు నేలమట్టం

**వికారాబాద్,ఆగస్ట్ 12(ఆర్ఎన్ఎ):**

సుమారు నూట యాభై ఏళ్ల నాటి పురాతన భారీ మర్రిచెట్టు- నేలమట్టమైంది. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని కోడంగల్ చౌరస్తా సమీపంలో బాలు టిఫిన్ సెంటర్ వద్ద ఈ వృక్షం నెలకు కూకటీ- వేళ్లతో పెకులించి కింద పడింది. గత రెండు రోజులుగా కురుసిన భారీ వర్షాలకు ఈ మర్రి చెట్టు కూలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి వేర్లతో పూర్తిగా పడిపోయిన మర్రి వృక్షాని పరిశీలించారు. ప్రతి రోజు ఈ చెట్టు- కింద బాలు అనే వ్యక్తి టిఫీన్ సెంటర్ నడిపేవాడు. అయితే ఈ రోజు ఉదయం భారీగా వర్షం పడటంతో టిఫీన్ సెంటర్ బంద్ చేశాడు. దీంతో ఎవరికి ఏలాంటి ప్రమాదం జరగలేదు. షాద్‌నగర్ నుంచి పరిగికి వచ్చే రహదారిలో ఈ చెట్టు- పడిపోవడంతో ప్రయాణికులకు ఏలాంటి ప్రమాదాలు జరగలేవు. విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. అటు- ఆటూ రెండు స్థంబాలు విరిగి నెలకు వంగిపోయాయి. వెంటనే మున్సిపల్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారుల సమన్వయంతో చెట్టు-ను కొంత సమయం తీసుకుని రంపలతో కట్ చేసి చెట్టు-ను రోడ్డుపై నుంచి తొలగించారు. విద్యుత్ శాఖ అధికారులు దగ్గరుండి వెంటనే స్థంబాలను వైర్లను సరి చేశారు. కొంత రాకపోకలకు అంతరాయం ఎర్పడ్డ తర్వాత ప్రయాణికులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది

**ప్రశాంత ఎన్నికలపై మంత్రి లోకేశ్ వ్యాఖ్య**

**అమరావతి,ఆగస్ట్ 12(ఆర్ఎన్ఎ):**

పులివెందులలో జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ స్పందించారు. పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచిందన్నారు. 30 ఏళ్ల తరువాత ప్రజలంతా నిర్భయంగా బయటకు వచ్చి తమ ఓటు- హక్కును వినియోగించుకున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా పులివెందుల ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అయితే వైసీపీ మూర్ఖత్వానికి మరణం లేదని మరోసారి రుజువైందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ప్రజాస్వామ్యం అంటే ఎన్నికలు నిర్వహించడం... అంతేకానీ భయపెట్టి ఏకగ్రీవం చేసుకోవడం కాదని వైసీపీ అగ్రనాయకత్వానికి మంత్రి నారా లోకేష్ చురకలంటించారు. ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీ-సీ ఉప ఎన్నికల పోలింగ్ మంగళవారం ముగిసింది. కొన్ని చోట్ల చెదురుమదురు సంఘటనలు మినహా మిగిలిన చోట్ల ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. అయితే సాయంత్రం 5.00 గంటల వరకు క్యూలైన్‌లో ఉన్న వారికి ఓటు- హక్కు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల అధికారులు కల్పించారు. ఈ ఎన్నికల్లో ప్రధాన పోరు.. టీ-డీపీ, వైసీపీ మధ్యే నెలకొంది. పులివెందుల్లో టీ-డీపీ అభ్యర్థి మారెడ్డ లతా రెడ్డి, వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డి.. అలాగే ఒంటిమిట్టలో టీ-డీపీ నుంచి ముద్దు కృష్ణారెడ్డి, వైసీపీ నుంచి ఇరగం రెడ్డి బరిలో నిలిచారు. ఇక ఈ ఉప ఎన్నికల పోలింగ్ కోసం పులివెందుల్లో 15, ఒంటిమిట్టలో 30 కేంద్రాలను ఏర్పాటు-చేశారు.

## సంపాదకీయం

# పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ ఓ గుంటనక్క !

పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ మరోమారు ప్రేలారు. మొననటి ఆపరేషన్ సింధూర్‌తో బుద్ధి రానట్టుగా ఉంది. భారత్ చేసిన తప్పు ఏంటంటే పక్కలో బల్లెంలా ఉన్న పాక్‌ను నమ్మడమే. కాల్పుల విరమణను నోటిమాటగా నమ్మి విరమించుకోవడం తప్పు. ఇకపోతే భారతదేశ విభజనతో పాకిస్థాన్ ఏర్పడిందన్న కనీస జ్ఞానం లేని పాలకులు ఇప్పుడు భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. అమెరికా ద్గ్గరకు తీసే కొద్దీ పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ నెచ్చిపోయి మాట్లాడుతున్నారు. అమెరికాను ఉగ్రవాదులు వెంటాడి ట్విన్ టవర్స్‌ను కూల్చి విషయం మర్చి పోయిన ట్రంప్ భారత్‌ను వ్యతిరేకించే క్రమంలో పాక్‌ను మళ్లీ చేరదీస్తు న్నాడు. పాక్ పన్నాగాలు తెలిసీ మనం మొన్నటి ఆపరేషన్ సిందూర్ సమయంలో అనవసరంగా తొందర పడ్డామా అన్నది ఆలోచించాలి. మునీర్ లాంటి గుంటనక్కలను ఇంకా నమ్మకుండా జాగ్రత్త పడాలి. ఇకపోతే స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోబోతున్న తరుణంలో భారత స్వాత్ర్య ఉద్యమ చరిత్ర గురించి ప్రజలు తెలుసుకోవాలి. బ్రిటిషర్ల దమనకాండ కన్నా విభజన వల్ల జరిగిన రక్తపాతమే అధికం. దాదాపు పదిలక్షల మంది ఊచకోతకు గురయ్యారంటే ఆ రక్తపాతం ఎంతగా పారిందో నేటితరం తెలుసుకోవాలి. విభజన గాయాలను అధ్యయనం చేయాలి. బ్రిటిష్ వారు పోతూపోతూ దేశాన్ని మతప్రాతిపదకన విభజించే చిచ్చు పెట్టారు. ఇందుకు గాంధీ, నెహ్రూ,జిన్నాల పాత్రను కాదనలేం. ఒక్కటిగా ఉన్న భారతావనిని ముక్కలు చేద్దామ్న ప్రతిపాదనను ఆనాడు గాంధీ,నెహ్రూలు పట్టించుకోలేకపోయారు. బ్రిటిష్ వారు పాలించడం వల్ల కలిగిన నష్టం కంటే విభజించడం వల్ల కలిగిన నష్టం పూడ్చుకోలేకుండా పోయింది. పాక్ ఇప్పుడు పక్కలో బల్లెంలా ఉగ్రవాదంతో భారత్‌తో చెలగాటమాడుతోంది. విభజనను ఆపడానికి నాటి నాయకులకు శక్తి లేకుండా ..స్వాతంత్ర్యంతో ముడిపెట్టి చేతులు కట్టేశారు. ఓ రకంగా ఈ నష్టం భూమ్యా కాశాలు ఉన్నంత వరకు తీరవనే చెప్పాలి. మతతత్వం సమాజాన్ని కార్చిచ్చులా భస్మీపటలం చేస్తుందని ఆనాటి విభజన రుజువు చేసింది. నేటికీ అది రావణకాష్టంలా రగులూతనే ఉంది. అందుకు ఇటీవలి పహల్గమ్ వరకు ఎన్నో రక్తపాతాలను చూఊశాం. విద్వేషం, విధ్వంసాలతో కూడా విభజన సాగింది. భరత మాత నుదిటిపై నేటికీ ఆ రక్తపు చారికలు ఇంకా వరదలా కొనసాగుతూనే ఉన్నాయి. అలాంటి మహా భయంకరమైన విధ్వంసం, విషాదం మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు చోటు చేసుకొంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంబరం కంటే దేశ విభజన కారణంగా జరిగిన రక్తతర్పణమే భయంకర విషాదంగా మారింది. లక్షలాది అమాయకులు ఊచకోతలకు గురయ్యారు. వేలాదిమంది మహిళలు అత్యాచారాలకు గురయ్యారు. ఆస్తులు లూటీ అయ్యాయి. స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకోబోతున్నవేళ దేశం మరోమారు నాటి విభజన రక్తపాతాన్ని గుర్తు చేసుకోవాలి. మతతత్వం మనుషులను ఎంత భయంకరంగా విభజిస్తుందో అన్నది మరువలేని గాయంగా మిగిలింది. అన్నదమ్ముల్లా ఉన్న హిందూముస్లింలను మతం పేరుతో బ్రిటిషర్లు విభజించి పాలించారు. ఇదే మీ దేశం అంటూ గీతగీసి వెళ్లారు. జాతీయోద్యమం కులమతాలకు అతీతంగా ప్రజలను ఏకం చేస్తుంటే కొందరు రాజకీయనేతలు స్వార్థ ప్రయోజనాలను ఆశించిన మతతత్వం రాజేసారు. 1937 నాటికి అది మరింత తీవ్రస్థాయి దాల్చింది. జిన్నా ద్విజాతి సిద్దాంతాన్ని ముందుకు తెచ్చాడు. ఈ దేశంలో ఇతర మతాలను అణచివేసి హిందూరాజ్యం స్థాపించాలని కాంగ్రెస్ ప్రయత్ని స్తోందని జిన్నా రెచ్చగొట్టుడు ప్రసంగాలు మొదలెట్టాడు. గాంధీ మీద తీవ్ర విమర్శలు చేశాడు. దీంతో సొంత గడ్డ మీద హిందువులంతా బానిసలయ్యారు. విభజిత పాక్ భూభాగం నుంచి గుట్టలుగా శవాలు ఢిల్లీకి వచ్చాయి. అక్కడి హిందువులను ఊచకోత కోశారు. ఊచకోతలు తప్పించుకుని మిగిలిపోయిన వారు పాక్‌లో బలవంతంగా ముస్లింలుగా మారాల్సి వచ్చింది. బలవంతపు మతమార్పిళ్లతో ఇస్లాంలోకి మార్చారు. ఇది మన స్వాతంత్ర్య చరిత్రలో మిగిలిన విషాదం. భారత జతీయోద్యమంలో లక్షలాది హిందూ ముస్లిం ప్రజలు భుజం భుజం కలుపుకొని కదన రంగంలో పోరాడితే... జిన్నా విద్వేషాగ్నిని రగిలించే ప్రయత్నాలకు బ్రిటిషర్లు ఆజ్యం పోశారు. మతాలకు అతీతంగా అనేకమంది నాయకులు స్వరాజ్యం కోసం పోరాడుతుండగానే ముస్లిం లీగ్ చాపకింద నీరులాగ మతతత్వాన్ని విస్తరింపచేసింది. 1947 నాటికి అది పతాకస్థాయికి చేరింది. పోతూ పోతూ బ్రిటీషు వాళ్లు మన దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చటానికి, ఇంకా అనేక కార్చిచ్చులు రగిలించటానికి కారణమైంది. మరోపక్క కాంగ్రెస్‌లో అధికారం కోసం జరిగిన ముఠా తగాదాలు కూడా దీనిని చిన్నదిగా చేశాయి. తూర్పు బెంగాల్లో మైనార్టీలుగా ఉన్న హిందువుల మీద దాడులు జరిగాయి. ఒకదానికి ఒకటి ప్రతీకారంగా మతతత్వవాదులు ప్రజలను రెచ్చ గొట్టారు. హిందూ – ముస్లిం విబేధాలు దారుణ మారణ కాండకు దారి తీసినా పెద్దా పట్టించుకోలేదు. ఇండియా వైస్రాయి మౌంట్ బాటన్ ... ఏప్రిల్‌లో రాజకీయ పక్షాలతో చర్చలు జరిపాడు. తరువాత 1947 ఆగస్టు 14 అర్ధరాత్రి దేశ విభజన, స్వాతంత్ర్య ప్రకటన చేశాడు. ముస్లింలీగ్ ప్రేరేపించిన మతతత్వం విజృంభించి, దేశం రెండుగా విడిపోయింది. ఇలా స్వాతంత్ర్య ఉత్సాహం ఉవ్వెత్తున లేవాల్సిన 1947 ఆగస్టు 15.. మతకలహాల నీడతో అంధకారమై పోయింది. మత ప్రతిపాదికన ప్రజలు తమ తమ ఇళ్లను, ఆస్తులను వదిలి వెళ్లిపోవాల్సి వచ్చింది. అదే సందర్భంలో పిచ్చెక్కిన మతోన్మాదం దాడులకు, దౌర్జన్యాలకు బరి తెగించింది. హత్యలూ, అత్యాచారాలూ, అత్యంత అమానవీయ సంఘటన లూ చోటు చేసుకున్నాయి. రైళ్లు రక్తసిక్త మృతదేహాలతో, అగమ్యగోచర విషాద వదనాలతో ప్రయాణించాయి. వేలాది మంది ప్రజలు తమ ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా తమదైన నేలను వదిలి, తమది కాని గడ్డ మీదికి కేవలం మతం ప్రతిపాదికన కాందిశీకులుగా తరలిపోవాల్సి వచ్చింది. మధ్యలోనే ఎంతో మంది తమ కుటుంబ సభ్యులను కోల్పోయారు. మహిళలను ఎవరెవరో బలవంతంగా లాక్కెళ్లిపోయి, అత్యాచారాలకు పాల్పడ్డారు. వేలాదిమంది బాలబాలికలు తమ తల్లిదండ్రుల నుంచి తప్పిపోయి, అనాథలై పోయారు. ప్రజలకు అవసరమూ, ఆమోదమూ లేని దేశ విభజన సృష్టించిన ఇలాంటి విషాద, విచారకర దృశ్యాలెన్నో ఇప్పటికీ కళ్లముందు కదలాడుతున్నాయి. ఇవన్నీ తెలుసుకోవాలి. దాదాపు 2 శతాబ్దాలు ఏండ్లు భారత్‌ను ఏలిన ఆంగ్లేయులు వెళ్లిపోతూ భారత ఉపఖండంలో పెట్టిన విభజన చిచ్చు నేటికీ దాయాది దేశాల మధ్య రగులుతూనే ఉన్నది. దేశ విభజనతో సుమారు 1.5 కోట్ల మంది పౌరులు నిరాశ్రయులయ్యారు. దాదాపు పది లక్షల మందిని బలితీసుకున్న విభజన గీత నేటికీ రక్తమోడుతూనే ఉన్నది. భారతదేశం నుంచి 60 లక్షల మంది పాకిస్థాన్‌కు తరలిపోతే.. పాకిస్థాన్ నుంచి 40 లక్షల మందికి పైగా భారతదేశానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణల్లో రెండు లక్షల నుంచి 20 లక్షల మంది వరకు మరణించారని చరిత్ర చెబుతోంది. చట్టాన్ని అమలు చేసే వారు లేక మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరిగాయి. విభజిత పాక్, బంగ్లాలో ఇంకా ఛాందసవాద మతోన్మాదుల విజృంభణ కారణంగా అక్కడి మైనార్టీ హిందువులు విధిలేక మతం మారడమో, హత్యలకు గురికావడమో జరుగు తూనే ఉంది. చరిత్ర తెలియని మునీర్ లాంటి మూర్ఖులు భారత్ గురించి ప్రేలుతుంటే చూస్తూ ఊరుకోవడం సరికాదు. సరైన సమయంలో గట్టిగా బుద్ధి చెప్పాల్సిందే.

# విభజనతో పాటే కాశ్మీర్ చిచ్చు

**నాటి పాలకుల దృష్టి లోపం**
**సమర్థ నాయకత్వ లోపంతో సమస్యలు**

**న్యూఢిల్లీ,ఆగస్ట్12(ఆర్ఎన్ఎ):**

బ్రిటిష్ పాలకలు దేశాన్ని విభజించడమే కాకుండా.. అనేక మెలికలు పెట్టి వెళ్లారు. అలాంటి దాంట్లో కాశ్మీర్ సమస్య ఒకటి. నేటికి అది రావణకాష్టంగా మారడానికి కారణం వారి కుత్సిత రాజకీయ తంత్రమే. వెళుతూవెళు తూ సంస్థానాలను వారి స్వేచ్ఛకు వదిలేసి వెళ్లారు. ఇదే క్రమంలో భారత్ ఆశ్రయం పొంది భారత్‌లో విలీనం కావడానికి కాశ్మీర్ రాజు హరిసింగ్ చేసిన ప్రయత్నాల ను విభజిత పాక్ అడ్డుకుంది. కొంత భాగాన్ని ఆక్రమించడంతో దిక్కులేని స్థితిలో కాశ్మీర్ రాజు భారత్ ఆశ్రయం పొందాడు. అయితే ఆనాటి ప్రధాని నెహ్రూ తాత్సారం, ఉదాసీనత కారణంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య అలాగే ఉండిపోయింది. అలాగే 370 ఆర్టికల్‌తో కొత్త చిచ్చును కూడా నెహ్రూ రాజేశారు. తొలుత కశ్మీర్ రాజు హరిసింగ్ స్వతంత్రంగా ఉంటానని చేసి, పాకిస్థాన్‌తో మమేకం అయ్యేందుకు ప్రయత్నించారు. కానీ వెంటనే తమతో మమేకం కాకపోవడంతో పాకిస్థాన్‌లోని ప్రభుత్వం ఆక్రమిత కశ్మీర్ భాగంలోని గిరిజనులను ఉసిగొలిపితే కశ్మీర్ రాజు హరిసింగ్.. నాటి నెహ్రూ ప్రభుత్వాన్ని శరణు కోరారు. తర్వాత కశ్మీర్ కూడా భారతదేశంలో భూభాగమైనా.. ఆక్రమిత కాశ్మీర్ సమస్యనేటికీ తెగడంలేదు. కాశ్మీర్ రాజు ఒప్పందం మేరకు కాశ్మీర్ యావత్తూ భారత్ భూభాగంగా ఉండాలి. కానీ పాక్ పాలకు తీరు, నాటి భారత్ పాలకుల ముందు చూపు లేకపోవడం కారణంగా నేటికి దానిని రావణ కాష్టంగా మార్చేశాయి. మిలిటెంట్ల చొరబాట్లు, పాక్ సైన్యం అకారణంగా కాల్పులు జరుపడం నిత్యకృత్యంగా మారింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారి తీసింది. మత ఘర్షణల నివారణకే దేశ విభజన వందేండ్ల పోరాటం తర్వాత భారత్ 1947లో వలస పాలకుల నుంచి విముక్తి పొందింది. బ్రిటన్ పార్లమెంట్ స్థానంలో భారత స్వాతంత్ర్య చట్టం అమలులోకి వచ్చింది. ఆగస్టు 15వ తేదీ నుంచి బ్రిటీషువారి పాలన ముగుస్తుందని ఆ చట్టం నిర్దేశించింది. అలాగే దేశాన్ని రెండు సార్వభౌమ దేశాలైన ఐక్య భారత్, అధినివేశ పాకిస్థాన్‌గా విభజించాలని సూచించింది. రెండు దేశాలకు కేటాయించాల్సిన ప్రాంతాల పర్యవేక్షణకు బ్రిటీషు వారు సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్‌ను రంగంలోకి దించారు. వృత్తిరీత్యా న్యాయాధికారి రాడ్‌క్లిఫ్‌ను సరిహద్దు కమిషన్‌కు చైర్మన్‌గా నియమించారు. ఒక దేశాన్ని రెండు స్వతంత్ర దేశాలుగా విడగొట్టే గీత గీయడానికి ఈ కమిషన్‌ను నియమించారు. ఢిల్లీ దేశ విభజన అనంతరం దాదాపు 1.5 కోట్ల మంది తమ నివాస ప్రదేశాలను వదిలి రాడ్‌క్లిఫ్ గీతకు అటూ ఇటూ ప్రయాణించారు. వారిలో కొందరు కాలినడకన, మరికొందరు రైళ్లలో, బస్సుల్లో రవాణా వసతి ఏది దొరికితే దానిలో గీత దాటారు. ఈ సందర్భంగా జరిగిన మతోన్మాద మారణకాండలో దాదాపు పదిలక్షల మంది తమ ప్రాణాలు కోల్పోయారు. లక్షల కుటుంబాలు సర్వస్వం కోల్పోయి వీధిన పడ్డాయి. వేల మంది మహిళలపై లైంగిక దాడులు జరిగాయి. దేశవిభజనతో ఒక ప్రాంతం నుంచి మరోప్రాంతానికి తరలివెళ్తున్న నిరాశ్రయులైన జనంతో ఢిల్లీ గుడారాల నగరంగా మారి పోయింది. ఇండ్లను, పుట్టి పెరిగిన ప్రాంతాలను వదిలి, మతకల్లోలాల్లో సర్వం పోగొట్టుకొని శరణార్థులుగా మారారు. పాకిస్థాన్ నుంచి భారత్‌కు వలస వచ్చిన హిందువులు, సిక్కులదీ ఇదే పరిస్థితి. అదే సమయంలో ఢిల్లీ జనాభాలో.. వలస వచ్చిన ప్రజల సంఖ్య దాదాపు మూడోవంతు వరకు చేరుకున్న దంటే.. ఏ స్థాయిలో వలసలు జరిగాయో ఊహించుకోవచ్చు. నిట్టనిలువునా చీలిన పంజాబ్ లోనూ ఇదే పరిస్థితి. పలు కాలేజీలు వలస ప్రజల శిబిరాలుగా మారిపోయాయి. కనీస సౌకర్యాలు లేక, ఆహారం లేక జనం అలమటించిపోయారు. ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ ఆహారం రోజుకు ఒక చపాతీకి తగ్గించారు. ఆకలితో అల్లాడి వేల మంది మరణించారు. ఇంతటి దారుణం తరవాత కూడా పాక్ భారత్‌తో యుద్ధం చేసి ఓడిపోయింది ఆనాడే ఆక్రమిత కాశ్మీర్ సంగతి తేల్చి వుంటే ఇవాళ ఈ గతి ఉండేది కాదని చరిత్రకారులు అంటారు.

# రేవంత్‌రెడ్డికి సవాల్‌గా జూబ్లీహిల్స్

**బిసి రిజర్వేషన్లతో పాటు...స్థానిక ఎన్నికలు**
**గెలుపు కోసం బిఆర్ఎస్, బిజెపిల వ్యూహాలు**

**హైదరాబాద్,ఆగస్ట్12(ఆర్ఎన్ఎ):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, బిసి రిజర్వేషన్లు, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై

చర్య వంటి సమస్యలు ఇప్పుడు కాంగ్రెస్‌కు సవాల్‌గా మారనున్నాయి. కబుర్లతో కాలక్షేపం చేస్తే ఇవి చుట్టుముట్టుకుంటాయి. సమయం దగ్గర పడుతోంది. వీటిని ఎలా పరిష్కరిస్తారన్నది రేవంత్ సమర్థతపైనే ఆధారపడి ఉంటుంది. దీనికితోడు పార్టీలోఐక్యత అన్నది డొల్లగా మారింది. మంత్రులు ఎవరికి వారు యమునా తీరం అన్న చందంగా ఉంది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్ష నటరాజన్ పెత్తనం కూడా ఎక్కువగా కనిపిస్తోంది. సొంతంగా సమీక్షలు, పాదయాత్రలు చేస్తూ ఆమె పార్టీలో రాజకీయేతర శక్తిగా మారుతున్నారు. జూబ్లీహిల్స ఉప ఎన్నికలో గెవడంతో పాటు, బిసి రిజర్వేషన్లకు అనుగుణంగా స్థానిక ఎన్నికలు నిర్వహించడం ద్వారా పార్టీలో బలిమి చాటుకోవడం ద్వారా సిఎం రేవంత్ తన స్థానాన్ని పదిలలం చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఎన్నిక కాంగ్రెస్ నేతలకన్నా సిఎం రేవంత్‌కు జీవన్మరణ సమస్యగా మారింది. ఇక్కడ ఉనికిని చాటితేనే రేవంత్ నాయకత్వానికి సవాల్ ఉండదు. ఇప్పటికే రేవంత్‌పై ముప్పేట దాడి చేస్తున్న కాంగ్రెస్ నేతలు ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓడిపోతే బంతాట ఆడు కుంటారు. అలాగే పదిమంది ఎమ్మెల్యలే వ్యవహారంలో తేడావచ్చి ఉప ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి మైనస్ కాగలదు. అందుకే సాధారణ ఎన్నికల కన్నా, ఉప ఎన్నికలు, స్థానిక ఎన్నికలు సవాల్‌గా మార నున్నాయి. బిసి రిజర్వేషన్లు ప్రకటించి, కేంద్రానిదే తప్పంటూ బట్టకాల్చి మీదవేసే ప్రయత్నాలు కూడా ఫలించవని తెలుసుకోవాలి. బిజెపి ఈ విషయంలో రేవంత్‌ను చెండాడేందుకు ఇప్పటికే రకరకాలుగా విమర్శలు చేస్తోంది. రిజర్వేషన్ల గండం ఎలా గట్టెక్కుతారన్నది కూడా ఇక్కడ ముఖ్యమే. చావోరేవో తేల్చుకునేందుకు రేవంత్ రెడ్డి సిద్ధం కావాల్సిన తరుణమిది. రానున్న ఎన్నికలో ఎక్కడ ఓటమిపాలైనా రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠకే భంగం వాటిల్లే ప్రమాదం ఉంది. జూబ్లీహిల్స్‌కు సంబంధించి ఓ వైపు అభ్యర్థి ఎంపికకు కసరత్తు చేస్తూనే మరోవైపు కాంగ్రెస్‌కు తిరుగులేదన్న సంకేతాలు పంపేందుకు రేవంత్ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇకపోతే జూబ్లీహిల్స్ రాజకీయం క్షేత్రస్థాయికి చేరింది. అన్ని పార్టీలు ఉప ఎన్నికల పోరును కార్యక్షేత్రంలోనే తేల్చుకునేందుకు సమాయత్తమవుతున్నాయి. విపక్ష బిఆర్ఎస్ కూడా ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇప్పుడు ఎన్నిక అనివార్యమయ్యింది. అందువల్ల బిఆర్ఎస్ ఈ స్థానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని పోరాడబోతున్నది. కాంగ్రెస్ వైఫల్యాలనే ఎక్కువగా ప్రచారానికి ఉపయోగించుకోనుంది. ఇక్కడ గెలవడం ద్వారా ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్న చందంగా కార్యాచరణ సిద్ధం చేసుకుంటోంది. ఇక్కడ విజయం సాధించి తెలంగాణలో ఇక బిజెపి, కాంగ్రెస్‌లకు స్థానం లేదని నిరూపించాలన్న పట్టుదలతో బిఆర్ఎస్ ఉంది. మరోవైపు ఈ ఉపఎన్నికకు అన్ని రాజకీయ పార్టీలు సమాయత్త మవుతున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలు వ్యూహరచన లో తలమునకలై ఉన్నాయి. ఎలాగైనా సరే సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలన్న పట్టుదలతో బిఆర్ఎస్, ఈ ఎన్నికల్లో గెలిచి సత్తా చాటాలని భాజపా భావిస్తోంది. మరోవైపు అధికార కాంగ్రెస్ పట్టు సాధించేందుకు పావులు కదుపుతోంది. బిఆర్ఎస్, కాంగ్రెస్ తమ అభ్యర్థులు ఎవరన్నది బహుశా ఎన్నికల ప్రకటన వచ్చే వరకు నానబెట్టడం ఖాయం.

# మోడీతో పాక్‌కు తీవ్ర నష్టం

**భారత్‌పై యుద్ధం మినహా మరోదారి లేదు**
**పాక్ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ప్రేలాపన**

**లాహోర్,ఆగస్ట్12(ఆర్ఎన్ఎ):**

నరేంద్ర మోదీ సారథ్యంలోని భారత ప్రభుత్వ చర్యలు పాక్‌కు చాలా నష్టం కలిగించాయి. ఈ చర్యలకు మనమంతా ఐకమత్యంగా ఎదురొడ్డి నిలవాలని పాకిస్థాన్‌కు చెందిన మాజీమంత్రి బిలావల్ భుట్టో అన్నారు. అధికారంలో లేకపోవడంతో ఖాళీగా ఉన్న ఆయన తన పార్టీని అధికారంలోకి తీసుకునిరావాలంటే భారత్ వ్యతిరేక వైఖరితో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నట్లుగా ఉంది. గతంలో మోడీపైనా విపరీత వ్యాఖ్యలు చేసిన భిలావల్ తాజాగా సింధు జలాల ఒప్పందం నిలుపుదల ఇలాగే కొనసాగితే భారత్‌పై యుద్ధం మినహా పాక్‌కు మరో ప్రత్యామ్నాయం ఉండకపోవచ్చని వార్నింగ్ ఇచ్చారు. పాక్ ప్రజలు యుద్దానికి సమర్థులంటూ రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. 'మేము యుద్ధం ప్రారంభించ లేదు. కానీ, ఆపరేషన్ సిందూర్ లాంటి దాడులు మళ్లీ చేస్తే పాక్‌లోని అన్ని ప్రావిన్స్‌ల (రాష్ట్రాలు) ప్రజలు మీతో (భారత్) పోరాడేందుకు సిద్ధమే. ఈ యుద్ధంలో భారత్‌కు ఓటమి తప్పదు' అని అన్నారు. పహల్గాం ఉగ్ర దాడి తరువాత భారత్ పాక్‌పై ఆపరేషన్ సిందూర్‌ను ప్రయోగించిన విషయం తెలిసిందే. పాక్‌కు గట్టి బుద్ధి చెప్పేందుకు సింధు నదీ జలాల ఒప్పందం అమలును కూడా నిలిపివేసింది. దీంతో, పాక్‌లో నదీ జలాల కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో తప్పును సరిదిద్దుకోవాల్సిన పాక్ నేతలు తమ దేశ ప్రజల్లో భారత్‌పై అకారణ ద్వేషం రగిలించి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు.ఇప్పటికే పాక్ ఆర్మీ చీఫ్ మునీర్.. అణుబాంబు ప్రయోగిస్తామంటూ ఉన్మాదంతో ఊగిపోయారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు– సగం ప్రపంచం అంతమైపోతుందని హెచ్చరించారు. సింధు జలాలను అడ్డుకునేందుకు భారత్ చేపట్టే నిర్మాణాలను కూడా కూల్చేస్తామని అన్నారు. నిర్మాణాలు పూర్తయ్యే వరకూ వేచి చూసి ఆపై ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. సింధు జలాలు భారతీయ కుటుంబ ఆస్తి కాదని కామెంట్ చేశారు. ఈ నదీ జలాల ఒప్పందం నిలుపుదలతో 250 మిలియన్‌ల మంది పాకిస్థానీలకు ఆహార కొరత ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. మునీర్ వ్యాఖ్యలకు భారత్ గట్టిగా బదులిచ్చింది. ఈ బాధ్యతారహిత వ్యాఖ్యలను ప్రపంచం అర్థం చేసుకుందని కామెంట్ చేసింది. పాక్‌లో అణ్వాయుధాలకు భద్రత లేదని, అక్కడి మిలిటరీ టెర్రరిస్టులతో కుమ్మక్కయ్యిందని ఈ వ్యాఖ్యలు మరోసారి స్పష్టం చేశాయని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.తాజాఆ బిలావల్ భుట్టో వ్యాఖ్యలుకూడా ప్రజలను రెచ్చగొట్టేందుకే అని అర్థం చేసుకోవచ్చు.

# విద్యార్థుల మధ్య గ్యాంగ్ వార్

**కేసు నమోదు చేసిన పోలీసుల దర్యాప్తు**

**హైదరాబాద్,ఆగస్ట్12(ఆర్ఎన్ఎ):**

ఎల్బీనగర్‌లో విద్యార్థి గ్రూపుల మధ్య జరిగిన గ్యాంగ్ వార్ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నట్లుగా సిసి కెమెరాల్లో నమోదు అయ్యింది. శుక్రవారం ఈ ఘటన జరగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొట్టుకున్న విద్యార్థులంతా అవినాష్ కాలేజీ వారుగా తెలుస్తోంది. ఒక గ్యాంగ్‌పై మరో గ్యాంగ్ దాడి చేసుకున్న దృశ్యాలు సీసీ ఫుటేజ్‌లో రికార్డ్ అయ్యాయి. గ్యాంగ్ వార్‌పై ఎల్బీనగర్ పోలీసులు కేసులు నమోదు చేశారు. మొత్తం 15మందిపై ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. విద్యార్థుల మధ్య వాగ్వాదం జరగడానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ విషయంపై కాలేజీ నిర్వాహకులను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులు ఘర్షణ పడుతుంటే కాలేజీ నిర్వాహకులు ఏం చేస్తున్నారని పోలీసులు ప్రశ్నించారు. అయితే ఘర్షణలో పలువురు విద్యార్థులకు గాయాలైనట్లు సమాచారం. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు పోలీసులు చెప్పారు. అయితే, కాలేజీ యాజమాన్యంపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువు చెబుతారని తమ పిల్లలను కాలేజీకి పంపిస్తే కాలేజీ నిర్వాహకులు ఇలాగేనా ప్రవర్తించేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.

# కాణిపాకం వినాయక బ్రహ్మోత్సవాలు

**వైభంగా నిర్వహించేలా ఏర్పాట్లు**

**కాణిపాకం,ఆగస్ట్12(ఆర్ఎన్ఎ):**

కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలకు చురుకుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ అధికారులు అందరు కలసి వినాయక చవితి రోజున మూల విరాట్‌కు నిర్వహించే అభిషేకం, భక్తుకు స్వామి దర్శనం కల్పించడంపై చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ మహాకుంభాభిషేకాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. 27నుంచి ప్రారంభ మయ్యే బ్రహ్మోత్సవాలు 21 రోజుల పాటు కొనసాగనున్నాయి. సామాన్య భక్తులకు పెద్దపీట వేయ నున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణపై పలు నిర్ణయాలు తీసుకున్నారు. రెండేళ్ల తర్వాత బ్రహ్మోత్స వాలను నిర్వహిస్తున్నందున భక్తుల సంఖ్య పెరగొచ్చని అభిప్రాయపడ్డారు. భక్తులెవరూ ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు పరిసర గ్రామస్తులు సహకరించాలని కోరారు. బ్రహ్మోత్సవాలు, ప్రత్యేక ఉత్సవాలు జరిగే రోజుల పాటు ఆలయంలో ఆర్జిత సేవలను రద్దు చేయనున్నారు. కాణిపాకం విచ్చేసే భక్తులకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడపనుంది. భక్తులకు బస, ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయనున్నారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులందరు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలు విజవంతం చేయాలన్నారు.

# వినాశనకర విధానాలతో దూరమవుతున్న విద్యా వైద్యం





**ఉచిత విద్యా వైద్యంకై ప్రజా పోరాటాలే శరణ్యం ఎఐఎఫ్‌డివై - ఎఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర సదస్సులో ప్రొఫెసర్ వినాయక రెడ్డి,ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**

జై భీమ్ న్యూస్, హన్మకొండ

పాలకుల వినాశనకర విధానాలతో ప్రజల అభివృద్ధికి ఉచితంగా అందించాల్సిన విద్య వైద్యం కార్పొరేట్ శక్తుల చేతుల్లో బందీగా పేద మధ్యతరగతి ప్రజలకు అందని ద్రాక్షగా మారిందని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఈరోజు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ గారి శత జయంతి వార్షికోత్సవాల్లో భాగంగా విద్య, వైద్యం- ప్రభుత్వ రంగం అనే అంశంపై రాష్ట్ర సదస్సు ఎ ఐ ఎఫ్ డి వై - ఎ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి పల్లె మురళి ల అధ్యక్షతన హనుమకొండ ప్రెస్ క్లబ్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ రాష్ట్ర సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ వినాయక రెడ్డి, గాదగోని రవి, మాట్లాడుతూ సామాజిక అభివృద్ధి ఆర్థిక అభివృద్ధి జరిగినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని కానీ వాటికి మూల కారణమైన విద్య వైద్యాన్ని వ్యాపారంగా మార్చి పేద మధ్యతరగతి ప్రజానీకానికి అందనంత దూరంలో ఉంచారని ప్రభుత్వ రంగంలో కొనసాగాల్సిన విద్యా వైద్య రంగాలను నీరుగార్చి ప్రైవేటీకరణ పేరుతో పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగించి దోచుకునేందుకు పాలకవర్గాలు వీలు కల్పించాలని 1991లో తీసుకువచ్చిన నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా ప్రైవేటీకరణ సరళీకరణ ప్రపంచీకరణ పేరుతో విచ్చలవిడిగా ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రైవేట్ ఆసుపత్రులకు అనుమతిలిచ్చి ఇష్టానుసారంగా దోచుకునేందుకు విధానా రూపకల్పన చేశారని ఈక్రమంలో ప్రభుత్వ విద్యాసంస్థలు ఆస్పత్రులు పూర్తిగా నీరుగార్చే విధంగా బడ్జెట్ కేటాయింపులు తగ్గించి మౌలిక సదుపాయాలు కల్పించకుండా పరోక్షంగా ప్రైవేటు విద్యా వైద్య వ్యవస్థలను ప్రోత్సహించడం జరుగుతుందని అందులో భాగంగా కష్టజీవులైన పేద మధ్యతరగతి ప్రజలకు విద్య వైద్యం అందని ద్రాక్షగా మారిందని, కనీస మౌలిక సదుపాయాలు లేకపోయినా ప్రైవేటు విద్యాసంస్థలను ప్రైవేటు ఆసుపత్రులను పట్టించుకునే నాధుడే లేరని అన్ని వ్యాపారాల కంటే విద్యా వైద్య వ్యాపారం కొన్ని వందల రెట్లు జరుగుతున్నదని ప్రజల బలహీనతలను ఆసరా చేసుకుని విపరీతమైన ఫీజులను దండుకుంటున్న కనీస నిబంధనలను పాటించకపోయిన ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ విద్యా వైద్య రంగాలను బలోపేతం చేసే విధంగా బడ్జెట్లో కనీసం 10 శాతం నిధులను కేటాయించి పేద విద్యార్థులు చదువుకోవడానికి ప్రజల వైద్యానికి తగిన తోడ్పాటు అందించాలని డిమాండ్ చేశారు. అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి శత జయంతి వార్షికోత్సవాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యా వైద్య రంగాలను ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ పాలకులపై ఒత్తిడి తెచ్చే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల రాష్ట్ర నిర్మాణ బాధ్యులు పెద్దారపు రమేష్ వస్కుల మట్టయ్య రాష్ట్ర కార్యదర్శులు వనం సుధాకర్ గడ్డం నాగార్జున బాలికల రాష్ట్ర కన్వీనర్ మాస్ సావిత్రి వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి ఎన్ రెడ్డి హంసారెడ్డి కుంభం సుకన్య నర్ర ప్రతాప్ మంద రవి కొత్తకొండ రాజమౌళి తాండ్ర కళావతి, ఇస్లావత్ దశరథ్ నాయక్, పోతుగంటి కాశి, టీ.కుమార్, గడ్డం శ్రీకాంత్, సుల్తానా బేగం, పొలబోయిన రాజు, మార్త నాగరాజు, రజియా బేగం,ఐతమ్ నగేష్, మలోతు సాగర్.రామస్వామి తదితరులతోపాటు ఆయా సంఘాల రాష్ట్ర కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన వరంగల్ పోలీస్ కమిషనర్



జై భీమ్ న్యూస్, హన్మకొండ

నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో వున్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని. అత్యాధునిక పరికరాల తో రూపొందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని వరంగల్ కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎద్కైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వ్రేలిముద్రలతో ఇతర సాక్ష్యాదారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన అధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాధమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని. వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి,సురేష్‌కుమార్, రిజినల్ ఎఫ్.ఎస్.ఎల్ జాయింట్ డ్కెరక్టర్ నీరజ, ఫింగర్ ప్రింట్ విభాగం ఇన్స్‌స్పెక్టర్లు రాజ్‌కుమార్,శ్రీధర్, ఆర్.ఐలు శ్రీధర్,స్పర్జన్‌రాజ్, శ్రీనివాస్,చంద్రశేఖర్, ఫింగర్ ప్రింట్ ఎస్.ఐ కిరణ్‌తో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాకతీయ విశ్వవిద్యాలయంలో ఆగస్టు 19,20,21 తేదీల్లో తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించిన కే.యూ వి.సి ప్రతాప్ రెడ్డి




జై భీమ్ న్యూస్, కే.యూ క్యాంపస్

ఆగష్టు 19, 20, 21 తేదీల్లో విశ్వవిద్యాలయ ఆడిటోరియం ప్రాంగణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే "తెలంగాణా సైన్స్ కాంగ్రెస్ (టీ.ఎస్.సి-2025)" ఏర్పాట్ల పై వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ, అతిథులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తగిన ఏర్పాట్లు చేపట్టాలని, వర్షాభావ పరిస్థితిని కూడా పరిగణనలోకి తీసుకుని, ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. వివిధ సెషన్ల కు అనుగుణంగా విశ్వవిద్యాలయ క్యాంపస్ లోని సెమినార్ హాల్ లను ఆధునిక సాంకేతిక పరికరాలతో సిద్ధం చేయాలని, విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు పూర్తి స్థాయిలో పాల్గొనేటట్లు ప్రోత్సాహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి దశలో వివరాలపై సమయానుకూలంగా సమాచారం అందించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో "తెలంగాణా సైన్స్ కాంగ్రెస్ (టి.ఎస్. సి - 2025)" ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, ఆచార్య పి. మల్లారెడ్డి, ఆచార్య ఎన్. ప్రసాద్, డాక్టర్ ఎం. స్వర్ణలత, డాక్టర్ డి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ సేవలను ప్రతి ఒక్క విద్యార్థి వినియోగించుకోవాలి" అని కాకతీయ యూనివర్సిటీ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (కో ఎడ్యుకేషన్) ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రమణ

జై భీమ్ న్యూస్, కే.యూ క్యాంపస్

విశ్వవిద్యాలయ కాకతీయ యూనివర్సిటీ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (కో ఎడ్యుకేషన్) కళాశాల లైబ్రరీ ఇంచార్జ్ డాక్టర్ ఎస్. సుజాత అద్వర్యం లో నిర్వహించిన "పద్మశ్రీ డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ గారి 133వ జయంతి" సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం లో ముఖ్య అతిదిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు, విజ్ఞాన కేంద్రాలు గ్రందాలయాలు అన్నారు, సోషల్ మీడియా మోజు లో విద్యార్థులు పుస్తక పటనం పై శ్రద్ధ తగ్గింది అన్నారు, ఈ కార్యక్రమం లో కళాశాల గ్రంధాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కే.యూ రెగ్యులర్ డిగ్రీ ఫలితాలను, దూరవిద్య ఫలితాలను విడుదలచేసిన కేయూ వి.సి ప్రతాప్ రెడ్డి



జై భీమ్ న్యూస్, కే.యూ క్యాంపస్

మే నెలలో నిర్వహించిన కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ రెగ్యులర్ మొదటి, రెండవ, మూడవ మరియు నాలుగవ సెమిస్టర్ పరీక్షలతో పాటు, దూర విద్య డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల తెలిపారు. ఫలితాల్లో ఉత్తీర్ణత శాతాలు మొదటి సెమిస్టర్ - 31%, రెండవ సెమిస్టర్ - 30%, మూడవ సెమిస్టర్ - 35%, నాలుగవ సెమిస్టర్ - 39%, దూర విద్య మొదటి సెమిస్టర్ - 24% ఉన్నాయి. పునఃమూల్యాంకనానికి (రివాల్యుయేషన్) ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆగష్టు 27వ తేది లోపు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. మరిన్ని వివరాల కోసం విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్ zzz1ndhdw1|d1df11qను సందర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, దూర విద్య కేంద్ర డైరెక్టర్ ఆచార్య బి. సురేష్ లాల్, అదనపు పరీక్షల నియంత్రణాధికారులు డాక్టర్ పి. వెంకటయ్య, డాక్టర్ ఎం. తిరుమలదేవి, డాక్టర్ జి. పద్మజ, డాక్టర్ అసిం ఇక్బాల్, పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజు, డాక్టర్ వి. మహేందర్, సహాయ రిజిస్ట్రార్ బి. నేతాజీ, ఎన్. సమ్మయ్య పాల్గొన్నారు.

## కే.యూలో స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విశ్రాంత బోధన, బోధనేతర ఉద్యోగులకు క్రీడా పోటీలు : ఆచార్య ఎర్రగట్టు స్వామి

జై భీమ్ న్యూస్, కె.యూ క్యాంపస్

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత బోధనా, బోధనేతర ఉద్యోగుల కోసం క్రీడాపోటీలు విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణంలో ఆగస్టు 13, 14 తేదీలలో నిర్వహించబడనున్నట్లు, బోధనా, బోధనేతర ఉద్యోగుల సంఘం క్రీడా కార్యదర్శులు ఆచార్య ఎం. ఎర్రగట్టు స్వామి మరియు సంగాల గిడియన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా తేదీలలో జరిగే క్రీడాపోటీలు ఇలా ఉంటాయి, 13వ తేది (సాయంత్రం) షేటిల్ బాడ్మింటన్ డబుల్స్ (పురుషులు మహిళలు): మధ్యాహ్నం 2:00 గంటలకు, టేబుల్ టెన్నిస్ (పురుషులు, మహిళలు) మధ్యాహ్నం 3:00 గంటలకు, టెన్నికాయిట్ సింగిల్స్ (మహిళలు) మధ్యాహ్నం 4:00 గంటలకు, 14వ తేది (ఉదయం) 11.00 గంటలకు వాలీబాల్ (పురుషులు), 11.30 నిమిషాలకు బాల్ బాడ్మింటన్ (పురుషులు), ఈ క్రీడల్లో పాల్గొనదలచిన విశ్రాంత బోధనా మరియు బోధనేతర ఉద్యోగులు పాల్గొనాలని వారు కోరారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య**



వరంగల్ జిల్లా, జై భీమ్ న్యూస్

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు స్వీయ రక్షణ పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాల్లో ఉండే ప్రజలు వెంటనే దగ్గరలోని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. గత కొన్ని రోజులుగా వరంగల్, హన్మకొండ, జయశంకర్ భూపాపల్లి జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలని ఎంపీ సూచించారు. ప్రధానంగా వర్షం సమయంలో చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదన్నారు. అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్థంభాలు, ట్రాన్సాఫార్మర్స్, ముట్టుకోరాదని కోరారు. ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్ద కు వెళ్ళరాదన్నారు. నది, నీటి వాగుల్లోకి చేపల వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. ప్రజలు అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు వెళ్లాలని సూచించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్ నంబర్లకు లేదా స్థానిక అధికారులకు సమాచారం అందించవలసిందిగా ఎంపీ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విభాగాలు, రక్షణ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కూడా సూచించారు.

## మరోమారు నామినేటెడ్ పోస్టుల భర్తీ

అమరావతి,ఆగస్ట్ 12(ఆర్ఎన్ఎ):

చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పలు నామినే-టె-డ్ పదవులను భర్తీ చేసింది. అందుకు సంబంధించిన కీలక ఆదేశాలను ప్రభుత్వం మంగళవారం జారీ చేసింది. అందులో భాగంగా 31 నామినేటెడ్ పదవులకు నేతల పేర్లను ఖరారు చేసింది. అయితే వీటిని కుల సమీకరణలో భాగంగా ఎంపిక చేశారు. ఆ జాబితాలో ఓసీ: 6, బీసీలు: 18, ఎస్సీలు: 4, ఎస్టీ: 1, మైనార్టీలు: 2 కేటాయించింది. అందుకు సంబంధించిన జాబితాను విడుదల చేసింది.

# ప్రెస్ క్లబ్ సాక్షిగా అంబేద్కర్ విగ్రహానికి అవమానం






**గ్రేటర్ వరంగల్, జై భీమ్ న్యూస్**

భారతరత్న బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అత్యంత అవమానీయంగా ఉరితాడు వలె తాడుతో గుంజుతు విగ్రహాన్ని కూల్చిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నిరసన కార్యక్రమాలు తెలియజేయడం జరిగింది. యావత్ భారతదేశానికి రాజ్యాంగం అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరచడమే కాకుండా ప్రశ్నించిన జర్నలిస్టులపై ఎదురు దాడి చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ, కేసుల పేరుతో మెంబర్షిప్ ల తొలగింపు పేరుతో అనైతిక చర్యలకు పాల్పడుతున్న కాలం చెల్లిన ప్రెస్ క్లబ్ కమిటీ ఒంటెద్దు పోకడలను నిరసిస్తూ ఈరోజు బాలసముద్రంలోని ప్రధాన రహదారి అయినటువంటి ప్రెస్ క్లబ్ ముందర రాస్తారోకో నిర్వహించి అనంతరము ప్రెస్ క్లబ్ ప్రధాన ద్వారం వద్ద బయటాయించి నిరసన తెలియజేయడం జరిగింది. ఇప్పటికైనా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అవమానానికి పశ్చాత్తాపం కానీ క్షమాపణలు కానీ చెప్పకుండా ఒంటెద్దు పోకూడతో ప్రెస్ క్లబ్ కాలం చెల్లిన అధ్యక్షులు, అతనికి వంత పాడుతున్న వారు చేస్తున్న అనైతిక చర్యలను తీవ్రంగా ఖండిస్తూ యూనియన్లకు అతీతంగా సీనియర్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో మంగళవారం ఈ నిరసన కార్యక్రమాలు జరిగాయి. అనంతరం అనంతరం అంబేద్కర్ అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారిపై క్రిమినల్ కేసులు బుక్ చేసి అరెస్ట్ చేయాలని సుబేదారి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నేతలు బిఆర్ లెనిన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ని ప్రెస్ క్లబ్ వేదికగా అవమానపరచడం చాలా బాధాకరం. ఈ అవమానకరమైన ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నాం. కాలం చెల్లిన కమిటీకి ప్రాతినిధ్యం వహిస్తూ ఇలాంటి అనైతిక చర్యలకు ఒంటెద్దు పోకడలు పోతూ జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరించి, కేవలం పదవుల కోసం పాకులాడుతూ ఈ అవమాన వెయ్య ఘటనలకు పాల్పడుతున్న, అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాను.. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అవమానానికి నిరసనగా మంగళవారం శాంతియుత నిరసన కార్యక్రమానికి పూనుకున్న గుంటిపల్లి విద్యాసాగర్ మాట్లాడుతూ తక్షణమే అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చిన చోటే నిలువెత్తు కాస్య విగ్రహాన్ని, స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాలం చెల్లిన ఇంకా పదవులను పట్టుకుని వేలాడుతూ అంబేద్కర్ను అవమానించిన వారు, కొత్త విగ్రహం పేరుతో జర్నలిస్టుల ఆర్థిక వనరులను దెబ్బతీసే కుట్ర చేస్తున్నారు ఆ కుట్రను తీవ్రంగా ఖండిస్తూ ప్రెస్ క్లబ్ నుండి ఒక రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా ఎవరైతే కూల్చిన నిందితులు ఉన్నారో వారే సొంత ఖర్చులతో ఈ యొక్క విగ్రహాన్ని ఏర్పాటు చేసి అంబేద్కర్ కు జరిగిన అవమానానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె హెచ్ -143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్ , తుమ్మ శ్రీధర్ రెడ్డి, కక్కెర్ల అనిల్ కుమార్ గౌడ్ , ఐజేయు స్టేట్ ఈసీ మెంబర్ గుంటి విద్యాసాగర్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు మస్కాపురి సుధాకర్ ప్రధాన కార్యదర్శి హర్షం రాజకుమార్, హన్మకొండ టెంజు జిల్లా అధ్యక్షులు భూరం ప్రశాంత్, వరంగల్ టెంజు అధ్యక్షుడు నవనీత్, కార్యదర్శి శివ, సీనియర్ జర్నలిస్టులు నంబూద్రి, శంషొద్దిన్, రామచంద్రం, కిషోర్, తిరుమల్, రామరాజు, ప్రెసా క్లబ్ ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బోడిగే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ఏఐఎఫ్ డివై రాష్ట్ర అధ్యక్షుడు కర్ర రాజిరెడ్డి మద్దతు తెలుపుతూ జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండి ప్రజల సమస్యలు తెలపాల్సిన వారే అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించడం శోచనీయమని ఇప్పటికైనా కూల్చిన విగ్రహం చోట కాశ్య విగ్రహం ఏర్పాటు చేసి, జరిగిన తప్పును సరిదిద్దుకొని అందరూ జర్నలిస్టులు ఐకమత్యంగా ముందుకు సాగాలని కర్ర రాజిరెడ్డి తెలిపారు.




## పింగిళి కళాశాలలో రేపు ప్రారంభం కానున్న రెండు రోజుల హిస్టరీ రాష్ట్ర స్థాయి వర్క్ షాప్!

**కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి**




**జై భీమ్ న్యూస్, హన్మకొండ**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండ చరిత్ర విభాగం ఆధ్వర్యంలో రేపు , ఎల్లుండి అనగా ఆగస్టు 13 మరియు14 తేదీలలో " కాకతీయాస్ టెంపుల్స్ - ఆర్ట్ అండ్ ఆర్కిటెక్చర్ "అనే అంశంపై రెండు రోజుల హిస్టరీ రాష్ట్ర స్థాయి కార్యశాలను ప్రారంభిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి.చంద్ర మౌళి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఓరుగల్లును పరిపాలించిన కాకతీయుల కాలంలోని దేవాలయాలు,శిల్పకళా విశిష్టతలను తెలియజేయడానికి నిర్వహించే రెండు రోజుల స్టేట్ లెవెల్ హిస్టరీ వర్క్ షాప్ విద్యావంతులకు, విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. సదస్సు కన్వీనర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ రూసా (రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్) సహకారంతో నిర్వహించనున్న ఈ రాష్ట్ర స్థాయి చరిత్ర కార్యశాలలో మేధావులు, ఆచార్యులు,విద్యావేత్తలు,అధ్యాపకులు,పరిశోధకులు, విద్యార్థులు, ఔత్సాహికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యశాలను విజయవంతం చేయాలని, కాకతీయుల దేవాలయ నిర్మాణం,శిల్పకళా వైభవ విశేషాలను,వాటి ప్రాధాన్యతను తెలియజేయడానికి ఈ వేదికను అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.. జి.సుహాసిని, ఐక్యూ ఏసికో ఆర్డినేటర్ డా. డి.సురేష్ బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం.అరుణ,కళాశాల వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అనిశెట్టి రజిత మృతికి కెసిఆర్ సంతాపం

**హైదరాబాద్,ఆగస్ట్ 12(ఆర్ఎన్ఎ):**

ప్రముఖ కవయిత్రి, అభ్యుదయ స్త్రీవాద రచయిత్రి, తెలంగాణ సాహితీవేత్త అనిశెట్టి రజిత మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొని, పీడిత వర్గాల పట్ల సామాజిక బాధ్యతతో కూడిన సాహిత్యాన్ని అందించిన వరంగల్ బిడ్డ అనిశెట్టి రజిత మరణం తెలంగాణకు తీరని లోటన్నారు. తెలంగాణ గొప్ప ప్రజాస్వామిక సాహితీవేత్తను కోల్పోయిందన్నారు. వారి అకాల మరణంతో శోకతప్తులైన బంధు మిత్రులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## గ్రంథాలయాలు విద్యార్థులకు ఆధునిక దేవాలయాలు ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్

**ప్రొఫెసర్ బి.చంద్రమౌళి**




**జై భీమ్ న్యూస్, హన్మకొండ**

పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల, వడ్డేపల్లి, హన్మకొండలో ఈరోజు భారత గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ జయంతిని కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి అధ్యక్షతన ఘనంగా జరుపుకోవడం జరిగింది. పద్మశ్రీ డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ భారతదేశంలోని గ్రంథాలయాలకు మాత్రమే కాకుండా ప్రపంచ గ్రంథాలయ వ్యవస్థకు దిశా నిర్దేశం చేసిన మహనీయుడు.రంగనాథన్ సేవలు చిరస్మరణీయం అని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పుస్తకాల కొనుగోలును అలవాటుగా మార్చుకొని స్వీయ గ్రంథాలయాలను నిర్మించుకోవాలని తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకొని పోటీ ప్రపంచంలో,ఉన్నత విద్యాభ్యాసంలో విద్యార్థులు రాణించాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో గ్రంథాలయాలు విద్యార్థులకు ఆధునిక దేవాలయాలు అని తెలిపారు. కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రంథాలయ విభాగాధిపతి డాక్టర్ బి యుగంధర్ మాట్లాడుతూ రంగనాథన్ అందించిన గ్రంథాలయ పంచ సూత్రాలు, కోలోన్ క్లాసిఫికేషన్ నేటికీ ఆచరణీయం అని తెలిపారు. కళాశాల గ్రంథాలయం దినపత్రికలు వారపత్రికలు టెక్ట్ బుక్స్, రిఫరెన్స్ ఫిక్స్ మరియు డిజిటల్ గ్రంథాలయ వసతిని కలిగి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. రామకృష్ణారెడ్డి, డా. సారంగపాణి డా. మాధవి, డా. అరుణ మరియు డా. లకన్ సింగ్ తదితర అధ్యాపక బృందం కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## భారీ వర్షాల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్**

భారీ వర్షాల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత శాఖలను అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలలో అప్రమత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్ 7981975495 ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ, తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రముఖ రచయిత్రి, కే.యూ విశ్రాంత ఉద్యోగిని అనిశెట్టి రజిత కు నివాళులర్పించిన కే. యూ రిజిస్ట్రార్



**జై భీమ్ న్యూస్, కే.యూ క్యాంపస్**

కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, విశ్రాంత విశ్వవిద్యాలయ ఉద్యోగిని అనిశెట్టి రజిత పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళి అర్పించారు, పలువురు బోధనా, బోధనేతర ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ప్రముఖ రచయిత్రి అనిశెట్టి రజిత మృతి బాధాకరం

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**





**జై భీమ్ న్యూస్, హన్మకొండ**

అనిశెట్టి రజిత గారి భౌతిక దేహాన్ని సందర్శించి, పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. తెలంగాణ మలి దశ ఉద్యమంలో రజిత క్రియాశీలకంగా పనిచేశారు. వారి పార్థివ దేహాన్ని దానం చేయడం ఎందరికో ఆదర్శం విలువలతో కూడిన జీవితానికి ఆమే నిదర్శనం. స్త్రీ సామాజిక సమానత్వం కోసం తన రచనల ద్వారా చైతన్యం నింపారు,వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి బంధుమిత్రులందరికీ ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాను అని అన్నారు.

## తిరుమలకు వాహనంలో వెళ్లే వారికి అలెర్ట్

**ఇకపై ఫాస్ట్ ట్యాగ్ తప్పనిసరి**

**జై భీమ్ న్యూస్ తిరుపతి**

తిరుమల శ్రీవారి దర్శనానికి వాహనాల్లో వచ్చే భక్తుల విషయంలో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై తిరుమలకు వచ్చే వాహనాలకు కచ్చితంగా ఫాస్టాగ్ ఉండాల్సిందేనని తేల్చి చెప్పంది. ఈ నూతన విధానం ఆగస్టు 15వ తేదీని నుంచి అమల్లోకి రానుంది టీటీడీ తాజా ప్రకటనలో పేర్కొంది. రోజురోజుకు తిరుమల శ్రీవారికి దర్శనానికి వచ్చే భక్తులు రద్దీ పెరుగుతుండడంతో.. అలిపి చెక్ పోస్ట్ వద్ద వాహననాల రద్దీ కూడా పెరుగుతుంది. అయితే ఫాస్ట్ ట్యాగ్ లేనీ వాహనాలను మ్యాన్‌వల్‌గా టోల్ తీసుకోవడానికి చాలా సమయం పడుతుంది. దీని వల్ల టోల్‌గేట్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. దీంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై దృష్టి పెట్టిన టీటీడీ వాహనాల్లో తిరుమలకు చేరుకునే భక్తులకు మెరుగైన భద్రతా ప్రమాణాలు, రద్దీ లేని ప్రయాణం, పారదర్శక సేవలను అందించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తిరుమలకు వచ్చే వాహనాలకు ఫాస్టాగ్ తప్పనిసి చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త విధానాన్ని ఆగస్ట్ 15 నుంచి అమల్లోకి తీసుకురానుంది. టీటీడీ తీసుకున్న తాజా నిర్ణయంతో అలిపిరి చెక్‌పోస్ట్ వద్ద వాహనాల రద్దీ తగ్గడంతో పాటు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటాయి. వచ్చిన వాహనాలు వచ్చినట్టే వెళ్లిపోవడంతో ట్రాఫిక్ జామ్ కూడా తగ్గనుంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# కే.యులో ఘనంగా గ్రంథాలయ దినోత్సవం






**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

గ్రంథాలయ పితామహుడు డా. ఎస్. ఆర్. రంగనాథన్ 133వ జయంతి సందర్భంగా మంగళ వారం సాయంత్రం కెయు కేంద్ర గ్రంథాలయం లో లైబ్రేరియన్స్ డే ఘనంగా జరిగింది. కెయు లైబ్రరీ ప్రొఫెషనల్స్ అసోసియేషన్, తెలంగాణా గ్రంథాలయ సంస్థ వరంగల్ శాఖ, కెయు కేంద్ర గ్రంథాలయం, లైబ్రరీ సైన్స్ డిపార్టుమెంటు సంయుక్తంగా డా. ఏ నాగేశ్వర రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాని కి యూనివర్సిటీ వి సి ప్రొ కె ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా జ్యోతి ప్రజ్వలన చేసి, డా ఎస్ ఆర్ రంగనాథన్ చిత్ర పటానికి పూల మాల వేసి కారమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ సేవలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ రంగంలో విశేషమైన ఉపాధి ఉద్యోగ అవకాశాలున్నాయని అన్నారు. కేంద్ర గ్రంథాలయంలో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. గ్రంథాలయ మెంబెర్ ఇంచార్జి గ్రంథాలయ విభాగాధిపతి డా. రాధిక రాణి. “రిలవెన్స్ ఆఫ్ రంగనాథన్ ఇన్ ది ఏజ్ ఆఫ్ ఏ ఐ “ అంశంపై గ్రంథాలయ విశ్రాంతాచార్యులు కె. రమణయ్య “రోల్ ఆఫ్ లైబ్రేరియన్స్ ఇన్ ది డిజిటల్ ఎరా” అంశాలపై కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఏంఎల్ఐసి కోర్స్ మొదటి ర్యాంక్ విద్యార్థిని నందిగామ భాగ్య లక్ష్మి కి బంగారు పతకం, జ్ఞాపిక ప్రదానం చేశారు. హనమకొండ జూనియర్ కాలేజ్ లైబ్రేరియన్ డా. జి . రాజేశ్వర్ కుమార్ ని ఉత్తమ లైబ్రేరియన్ అవార్డు తో సన్మానం చేశారు. ఎం. ఎస్సీ. బయో టెక్నాలజీ విద్యార్థిని పంతంగి హరిప్రియ కు ఉత్తమ చదువరి అవార్డు ను ప్రధానం చేశారు. ఎం ల్ ఐ ఎస్సీ విద్యార్థులకు ఇంటర్న్ షిప్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు వేదాంతం కృష్ణమా చార్య, డి. సత్యనారాయణ, ఎం. మనోహర్ రావు డా రంగమథన్ సేవలను కొనియాడారు. పి. ఇజాక్ ప్రభాకర్, టి. జవహర్, ఎం కోటేశ్వర రావు, డా కె ఇంద్రసేన రెడ్డి ఎం. కోటేశ్వర రావు, నిరంజన్ పాల్గొన్నారు. గ్రంథాలయ సిబ్బంది, కోర్సు విద్యార్థులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముంపు ప్రాంత ప్రజల అప్రమంతంగా ఉండాలి

**ఎవరు కూడాచేపల వేటకు వెళ్ళవద్దు**
**పస్రా ఎస్సై అచ్చ కమలాకర్**



**పస్రా, జై భీమ్ న్యూస్**

పస్రా మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు ప్రహిస్తున్నాయని, గుండ్ల వాగు ప్రాజెక్టు లోకి 25 అడుగులు గల నీటి సామర్థ్యం కి వరద నీరు వచ్చి చేరి మత్తడి పడుతుంది. ప్రవాహం పెరుగుతుండడంతో ముంపు ప్రాంత ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలి, ఎవరు కూడా చేపల వేటకి వెళ్ళద్దు, వర్షం తగ్గే వరకు పశువులని, మేకలని ఇంటి దగ్గరే మేపుకోవాలని పస్రా ఎస్సై కమలాకర్ అన్నారు. ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి , అత్యవసరమైతే వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలి. ముంపు ప్రాంత ప్రజలు ప్రమాదం అనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా పస్రా పోలీస్ స్టేషన్ నంబర్స్ 8712670085, 8712670086 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని లేదా ఎత్తైన సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తెలిపారు.

# హత్య కేసు నిందితున్ని రిమాండ్ పంపిన పోలీసులు

**ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్**
**కన్నాయి గూడెం ఎస్సై వెంకటేష్**



**కన్నాయిగూడెం, జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా కన్నయ్య గూడెం మండలంలోని సర్వాయి గ్రామంలో జరిగిన హత్య కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరు పరిచారు కేసు వివరాల ప్రకారం మూడు రోజుల క్రితం కన్నాయిగూడెం మండలం సర్వాయి గ్రామంలో జరిగిన మడి రాజబాబు (40) హత్య కేసులోని నిందితుడైన కోరం రంజిత్ ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు ఈ కేసులో పూర్తి విచారణ జరిపిన పోలీసులు సాక్షాలను సేకరించి నిందితుడిని అరెస్టు చేశారు అనంతరం మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు నిందితుడి బావ దగ్గర ఇంటి నిర్మాణ పనులు చేసి తనకు రావలసిన కూలి పైసల్ అడగక పని చేసిన మిగతా కూలి వారికి డబ్బులు ఇచ్చి మృతుడు రాజబాబుకి ఇవ్వడానికి నిరాకరించగా ఆ కూలి పని డబ్బుల గురించి నిందితుడి బావని నిలదీయగా అట్టి విషయాన్ని మనసులో పెట్టుకొని తన బావని డబ్బులు అడుగుతావా అని కోడిని కోసే కత్తితో రాజబాబు ప్రక్కటెంకల భాగంలో పొడవుగా తీవ్ర రక్తస్రావమై మృతి చెందాడు అనంతరం నిందితుడు పారిపోగా ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ కన్నయ్య గూడెం ఎస్సై ఇనిగల వెంకటేష్ మరియు సిబ్బంది నిన్న సాయంత్రం నిందితుడిని పట్టుకొని పూర్తి విచారణ జరిపి అనంతరం నిందితుడు కోరం రంజితుని రిమాండ్‌కు తరలించారు.

# ఎసిబికి చిక్కిన మహిళా ఉద్యోగి


**లంచం తీసుకుంటుండగా పట్టివేత**

**వికారాబాద్,ఆగస్ట్ 12(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ వ్యాప్తంగా అవినీతి అధికారుల గుండెల్లో ఏసీబీ గుబులు పుట్టిస్తోంది. లంచం తీసుకుంటున్న ప్రభుత్వ అధికారుల భరతం పడుతోంది. ఫిర్యాదులు వచ్చిన వెంటనే రంగంలోకి దిగి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటోంది. అయినా ప్రభుత్వ అధికారుల తీరు మారడం లేదు. లంచాల కోసం టేబుల్ కింద చేయిపెడుతున్నారు. తాజాగా వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో ఏసీబీ అధికారులకు ఓ మహిళా ఉద్యోగి లంచం తీసుకుంటూ దొరికింది. రంగారెడ్డి జిల్లా ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్ చెప్పిన వివరాల ప్రకారం .. రెవెన్యూ సెక్షన్లలో పనిచేస్తున్న సుజాత అనే మహిళా ఉద్యోగిని రూ.15 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు . నవాబుపేట మండల పరిధిలోని రెండు ఎకరాల అసైన్డ్ భూమి విషయంలో తహశీల్దార్ కార్యాలయానికి ప్రొసిడింగ్ కాపీ పంపించడానికి మహిళా ఉద్యోగి సుజాత 20 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసింది . కలెక్టర్ సంతకం కోసం టేబుల్ మీద ఫైల్ పెట్టడానికి 5 వేల రూపాయలు ముందుగానే ఫోన్ పే ద్వారా తీసుకుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏసీబీకి ప్రభుత్వం ఫ్రీహ్యాండ్ ఇచ్చింది. అవినీతి అధికారులు ఏ శాఖలో ఉన్నా.. ఏ హోదాలో ఉన్నా.. ఉపేక్షించొద్దని తేల్చిచెప్పింది. ఫిర్యాదులు రాగానే వెంటనే రంగంలోకి దిగాలని ఆదేశించింది. దీంతో లంచాల విషయం తెలిస్తే తమకు సమాచారం అందించాలంటూ టోల్ ఫ్రీ నంబర్ కు, వాట్సాప్ నంబర్ ను జనంలోకి విస్తృతంగా ఏసీబీ అధికారులు తీసుకెళ్తున్నారు.

# మిట్టపల్లి శివాని మృతికీ కారకులైన ఎస్సార్ కాలేజ్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**బీఎస్పీ వరంగల్ జిల్లా ఇన్చార్జ జన్ను అనిల్ కుమార్**



**జై భీమ్, ఆగస్టు 12 హనుమకొండ**

హనుమకొండ నయీమ్ నగర్ ఎస్సార్ జూనియర్ కాలేజీలో ఈనెల 3.వ తేదీ ఆదివారం రోజున అర్థాంతరంగా జీవితాన్ని చాలించిన మిట్టపల్లి శివాని మృతికి కారకులైన ఎస్సార్ కాలేజీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా ఇంచార్జ్ జన్ను అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షులు బస్కె నాగరాజు జిల్లా నాయకులతో హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగినది. మంచిర్యాల పట్టణంలో బీద కుటుంబానికి చెందిన శివాని తనకు ఇష్టమైన ఎంపీసీ గ్రూపులో చేరడానికి వస్తే యాజమాన్యం వారు బలవంతంగా తనను జీ మెయిన్స్ లో బలవంతంగా జాయిన్ చేపించుకొని ఆమెకు ఇంట్రెస్ట్ లేనటువంటి కోర్సులో తనను నానా రకాలుగా ఇబ్బందుల గురిచేయడమే ఆమె మరణానికి కారణమని, ఆమె యొక్క సూసైడ్ నోట్లో స్పష్టంగా కనబడినట్లు అనిల్ తెలిపారు. ఇట్టి విషయంపై పోలీసు యంత్రాంగం మరియు ఇతర సంఘాల ఒత్తిడి మేరకు మిట్టపల్లి శివాని తల్లిదండ్రులకు నామమాత్రంగా ఏదో నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకున్న ఎస్సార్ కళాశాల యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా బహుజన్ సమాజ్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వ నిబంధనలను తుంగల తొక్కి ఇష్టారాజ్యంగా నడుస్తున్న ప్రవేట్ విద్యాసంస్థలపై కొరడా గెలిపించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని సందర్భంగా తెలియజేయడం జరిగింది. తూతూ మంత్రంగా అప్పుడప్పుడు పర్యవేక్షణ చేస్తున్న ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు వారిచ్చే అమ్యామ్యలకు వంత పాడుతూ వారి అడుగులకు మడుగులు ఒత్తడం వల్లనే ఇలాంటి దుష్పరిణామాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని జన్ను అనిల్ తెలిపారు. మిట్టపల్లి శివాని మృతికి కారణమైన ఎస్సార్ జూనియర్ కాలేజ్ పై ప్రభుత్వం విచారణ చేపట్టి చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ నుండి చట్టపరంగా పోరాడతాము వ్యాఖ్యానించారు.

# మధ్యాహ్న భోజనం వంట కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**బి.ఎస్.పి వరంగల్ జిల్లా ఇన్చార్జి జన్ను అనిల్ అధ్యక్షులు బస్కే నాగరాజు**



**జై భీమ్, ఆగస్టు 12 వరంగల్**

వరంగల్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట చేసే కార్మికులు గత 20 సంవత్సరాల నుండి చాలీచాలని వేతనం తీసుకుంటూ పనిచేస్తున్నారు గత ప్రభుత్వాలలో మధ్యాహ్నం భోజనం వంట చేసే కార్మికులకు 1000 వేతనం ఉండేది గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2000 వేలు రూపాయలు అదనంగా పెంచి 3000 వేలు ఇచ్చింది వరంగల్ లో ప్రభుత్వ పాఠశాలలో సుమారుగా 400 కార్మికులు పనిచేస్తున్నారు చాలీచాలని జీతం తీసుకుంటూ అయినా పిల్లలకు మధ్యాహ్న భోజనం వండిస్తున్న కార్మికులు మధ్యాహ్న భోజనం ప్రైవేటు వ్యక్తులకు అప్పగింత వరంగల్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అక్షయపాత్ర ఫౌండేషన్ అందించారు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదేశాలు జారీ చేశారు కార్మికులు ఇకపై 3000 వేతనం మాత్రమే తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు మధ్యాహ్న భోజనం వడ్డించడం మాత్రమే చేయాలని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు చెబుతున్నారు కార్మికులు గత 20 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజనం వంట చేస్తున్నాము ఇదే మా జీవనాధారం మాకు న్యాయం చేయండి అని సోమవారం మంత్రి కొండ సురేఖ ఇంటి ముందు కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా చేయక మహిళలు అని చూడకుండా కార్మికులను అరెస్టు చేసి సుబేదారి పోలీస్ స్టేషన్ కు తరలించిన వైనం ఇకనైనా ప్రభుత్వం స్పందించి కార్మికులకు వెంటనే న్యాయం చేయాలి కార్మికులకే మధ్యాహ్న భోజనం వంట పని ఇవ్వాలని కార్మికులకు 3000 వేట నుండి 6 వేలకు పెంచాలని వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారానికి బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా కమిటీ నుండి రిప్రెండేషన్ ఇవ్వడం జరిగింది.

# కురవి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డి.ఎస్.పి తిరుపతిరావు

**కురవి, జై భీమ్ న్యూస్**





మహబూబాబాద్ జిల్లా కురవి మండలం వార్షిక తనిఖీలో భాగంగా కురవి పోలీస్ స్టేషన్ ని మహబూబాబాద్ డి.ఎస్.పి తిరుపతిరావు సందర్శించారు అనంతరం మొక్క నాటి తర్వాత పోలీస్ స్టేషన్ లోపల పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్‌లో ఉన్న వాహనాల వివరాల గురించి కురవి ఎస్ఐ గంద్రత్ సతీష్‌ని అడిగి తెలుసుకున్నారు ప్రతి ఫిర్యాదుపై స్పందించాలని బాధితులకు వెంటనే న్యాయం చేసి భరోసా కల్పిం చాలన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల అదృష్ట అప్రమత్తంగా ఉండాలని గ్రామాలలో సీసీ కెమెరాలు పెట్టుకునేలా గ్రామస్తులను ప్రోత్సహించాలని శాంతి భద్రతకు విఘాతం కల్పించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ సర్వయ్య కురవి ఎస్ఐ సతీష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సిబిఐకి న్యాయవాద దంపతుల హత్య కేసు

**స్వాగతించిన మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్,ఆగస్ట్ 12(జై భీమ్ న్యూస్):**



న్యాయవాదులు గట్టు-వామనరావు దంపతుల హత్యకేసును సీబీఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్ అబిడ్స్‌లోని ఓ కార్యక్రమానికి హాజరైన మంత్రి.. ఈ విషయంపై మాట్లాడారు. గత ప్రభుత్వం హయాంలో వామనరావు దంపతులను దారుణంగా హత్య చేస్తే విచారణ కూడా సరిగ్గా చేపట్టలేదని మంత్రి విమర్శించారు. దీంతో వామనరావు తండ్రి వెంకటరావు సుప్రీంకోర్టును ఆశ్రయించారని తెలిపారు. సుప్రీంకోర్టు తాజాగా ఈ కేసును సీబీఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. వారి హత్యలో గత ప్రభుత్వంలోని కొంతమంది పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉందని, దోషులు ఎంతటివారైనా చట్టం నుంచి తప్పించుకోలేరన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు- చెప్పారు. న్యాయవాదుల రక్షణ కోసం, చట్టం తెచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు**
**ఎప్పటికప్పుడు స్థానిక పోలీసులతో సంప్రదింపులో ఉండాలి**
**తక్కువ ఎత్తులో ఉన్న ప్రాంతాలు లేదా కాజ్‌వేలను దాటకూడదు**
**మహబూబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకాన్ ఐపిఎస్**
**అత్యవసరమైతే డయల్ 100నకు ఫోన్ చేసి పోలీస్‌ల సేవలు పొందండి**

**మహబూబాద్, జై భీమ్ న్యూస్**

మహబూబాబాద్ జిల్లా ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు,వాగులు,వంకలు,చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది.కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ సూచించారు.సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. నదులు, వాగులు, వంకల వద్దకు జాలర్లు, ప్రజలు చేపల వేటకు వెళ్ళకూడదని సూచించారు. పశువులను కాయడానికి నదులు,వాగులు,వంకల పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని సూచించారు. సాధ్యమైనంత వరకు అత్యవసర సమయాల్లో తప్ప మిగిలిన సమయాలలో బయటకు రాకుండా ఉండడానికి ప్రయత్నించవలసిందిగా సూచించారు.జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు,వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు.వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24ఐ7 అందుబాటులో ఉండే విధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు.ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసుల సేవలను పొందాలని కోరారు.ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి : వరంగల్ సీపీ



**వరంగల్, జై భీమ్ న్యూస్**

వరంగల్ జిల్లాలో రానున్న 72 గంటల్లో భారీ స్థాయిలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించారు. కావున వరంగల్ కమిషనర్ పరిధిలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి పోవాలని.. అలాగే శిదిలావస్థలో వున్న భవనాలు, ఇండ్లల్లో నివసించే వారు సైతం సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని పోలీస్ కమిషనర్ సూచించారు. భారీ వర్షాల కారణంగా పోలీస్ కమిషనర్ ప్రజలకు పలు సూచనలు చేస్తూ అత్యవసరం ఉంటేనే బయటకు రావాలి, , వర్షంలో వాహనం పై ప్రయాణించే వారు వాహనాల కండీషన్ పరిశీలించుకోవాలని.వాహనదారులు నిదానంగా డ్రైవింగ్ చేయాల్సి వుంటుందని,అలాగేభారీ వర్షాలున్నప్పుడు బయటకు రావొద్దని, ముఖ్యముగా వర్షం కురుస్తున్న సమయంలో చెట్ల కింద నిలబడటం ప్రమాదకరమని,విద్యుత్ స్థంబాల దగ్గర్లో నిలబడటం, తాకడం చేయద్దని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఏదైనా విపత్కర పరిస్థితులు ఏర్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

## ఆత్మకూరులో అత్యాధునిక స్పోర్ట్స్ మైదానం

**స్థల పరిశీలన చేసిన మంత్రి వాకిటి శ్రీహరి**

**మహబూబ్‌నగర్,ఆగస్ట్ 12(జై భీమ్ న్యూస్):**

ఆత్మకూర్ మున్సిపాల్టీలలో నూతనంగా నిర్మించనున్న క్రీడా మైదానాలకు రాష్ట్ర స్పోర్ట్ అథారిటి చైర్మన్ శివసేన రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి స్థల పరిశీలన చేశారు. ఆత్మకూర్ మున్సిపాల్టీ పరిదిలో జాతర మైదానం పక్కన అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఒక మినీ స్టేడియం, అదేవిధంగా జాతర మైదానంలో నడక వ్యాయామ దారులకు సౌకర్యాలు అధునీకరించడంతో పాటు పక్కనే ఒక ఇండోర్ స్టేడియం కొరకు ప్రణాళికలు సిద్దం చేసి ఇవ్వాలని సూచించారు. ఈ క్రీడా మైదానాలకు దాదాపు 5 కోట్ల నిధులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవ తీసుకొని 4 ఎకరాల స్థలాన్ని కేటాయించారని, అదేవిదంగా ఇండోర్ స్టేడియం ఏర్పాటు-కు సైతం స్థలం కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆత్మకూర్‌లో నిర్మించనున్న క్రీడా మైదానాలకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్దం చేసి స్పోర్ట్ అథారిటికి సమర్పిస్తే నెలరోజుల్లో పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలియ జేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కొన్ని హంగులతో క్రీడా మైదానాలు పూర్తి అయితే ఆత్మకూర్, అమరచింత మున్సిపాల్టీల రూపు రేఖలు మారిపోయాయని తెలియజేశారు. అనంతరం ఆగస్టు 25న హైదరాబాద్ ఎల్.బి. స్టేడియం టెన్నిస్ క్యాంప్లెక్స్ లో నిర్వహించనున్న సూపర్ స్పెషాలిటి హెల్త్ క్యాంప్ పోస్టరును మంత్రి, స్పోర్ట్ అథారిటి చైర్మన్ శివసేన రెడ్డి, అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

## గాజాలో మారణహోమం అంటూ పోస్ట్

**కాంగ్రెస్ ఎంపి ప్రియాంక వాద్రాపై ఇజ్రాయిల్ విమర్శలు**

**న్యూఢిల్లీ,ఆగస్ట్ 12(జై భీమ్ న్యూస్):**

వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీ వర్సెస్ ఇజ్రాయెల్‌గా మారింది. ఇజ్రాయెల్‌పై ప్రియాంకాగాంధీ పెట్టిన పోస్ట్ దుమారం రేపుతోంది. గాజాలో ఇజ్రాయెల్ మారణహోమం సృష్టిస్తోందని.. ఇప్పటికే 60,000 మందికి పైగా చంపారని.. అందులో 18,430 చిన్న పిల్లలు చనిపోవడం దారుణం అన్నారు. ఇప్పుడు వందలాది మంది పిల్లలు సహా లక్షలాది ప్రజలు ఆకలితో మరణించేలా చేయడం ఘోరం అని వ్యాఖ్యానించారు. మౌనం, నిస్సాహాయత కారణంగా ఈ నేరాలకు వీలు కల్పించడం కూడా నేరమే అని అన్నారు. పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ ఇంత విధ్వంసం సృష్టిస్తుంటే.. భారత ప్రభుత్వం మౌనంగా ఉండటం సిగ్గుచేటు- అని ప్రియాంకాగాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ప్రియాంక ఆరోపణలను భారతదేశంలోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ ఖండించారు. మీ మోసం సిగ్గుచేటు-అని వ్యాఖ్యానించారు. జాతి నిర్మూలన వాదనను ఖండించారు. ఇజ్రాయెల్.. హమాస్ ఉగ్రవాదులను మాత్రమే చంపిందన్నారు. పౌరులను హమాస్ మానవ కవచాలుగా ఉపయోగించుకుని దారుణలకు పాల్పడిందని గుర్తుచేశారు. గాజాలోకి ఇజ్రాయెల్ 2 మిలియన్ టన్నుల ఆహారాన్ని అందించిందని చెప్పారు. కావాలనే హమాస్.. పౌరులను నిర్బంధించి.. ఆకలిని సృష్టిస్తోందని తిప్పికొట్టారు. గత 50 సంవత్సరాల్లో గాజా జనాభా 450 శాతం పెరిగిందని పేర్కొన్నారు.

## ఏపిలో ఇక పర్మిట్ రూమ్‌లు

**అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు**

**అమరావతిహైదరాబాద్,ఆగస్ట్ 12(జై భీమ్ న్యూస్):**

మందుబాబులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీ ఎ-కై-÷-సజ్ రూల్స్ 2024ను సవరణ చేస్తూ.. ఏపీలో పర్మిట్ రూమ్‌లు అనుమతించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ మీనా జీవో ఎంఎస్ నెంబర్ 273కి అనుమతించింది. పర్మిట్ రూమ్‌కు సంబంధించి నియమ నిబంధనలను ఉత్తర్వుల్లో వెల్లడించింది. పర్మిట్ రూమ్ లైసెన్స్‌కు యాన్యువల్ ఫీజుగా రూ. 55 లక్షల వరకు రి-టైల్ ఎ-కై-÷-సజ్ ట్యాక్స్ ఉన్న వారికి రూ. 5 లక్షలు ఫీజు.. రూ. 65 నుంచి రూ. 85 లక్షల రి-టైల్ ఎ-కై-÷-సజ్ ట్యాక్స్ ఉన్న వారికి రూ. 7 లక్షల 50 వేల ఫీజు నిర్ణయించినట్లు- ఉత్తర్వులో పేర్కొన్నారు. పర్మిట్ రూమ్ ఫీజును ఒకేసారి మొత్తం చెల్లించాలని సూచించారు. 2025- 26 సంవత్సరానికి మాత్రమే ఆ పర్మిట్ రూమ్ లైసెన్స్ వర్తిస్తుందని తెలిపారు. నవంబర్ 10వ తేదీ లోపల లైసెన్స్ ఫీజు చెల్లించాలని ఉత్తర్వుల్లో వెల్లడించారు.

# డ్రోన్ల వినియోగంలో మాజీ సైనికుల సేవలు

**మరోసారి సమాజానికి సేవలు అందించే అవకాశం**
**హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్**

**విజయవాడ,ఆగస్ట్ 12(జై భీమ్ న్యూస్):**

మాజీ సైనికోద్యోగులకు డ్రోన్ల వినియోగంతో మరోసారి దేశానికి, సమాజానికి సేవలు అందించే అవకాశం వచ్చిందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్, కోరమాండల్ ఇంటర్నేషనల్ మరియు దక్ష డ్రోన్స్ ఆధ్వర్యంలో హోటల్ మినర్వాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ హాజరయ్యారు. ఈ సందర్భంగాకుమార్ విశ్వజీత్ మాట్లాడుతూ దేశానికి సేవలు అందించిన మాజీ సైనికోద్యోగులు డ్రోన్ల వినియోగంతో మరోసారి సమాజానికి సేవలు అందించే అవకాశం వచ్చిందన్నారు. దీని ద్వారా వాళ్లు ఉపాధి పొందుతూ కొద్దిమందికి స్వయం ఉపాధి అవకాశాలను కూడా కల్పించ వచ్చొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉందని, మాజీ సైనికోద్యోగులకు ఎంతో సేవలు అందిస్తుందన్నారు. అంతేకాకుండా వారికి ఇంకా ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనాఉందన్నారు. దేశ రక్షణకు పాటు-పడిన వారికి ఎన్ని అవకాశాలు కల్పించినా తక్కువేనన్నారు. డ్రోన్ల వినియోగంలో కోరమాండల్ కల్పిస్తున్న అవకాశాలను వారు ఉపయోగించుకోవాలని, ఇది ఆరంభం మాత్రమేనన్నారు. కోరమాండల్ కంపెనీ, మాజీ సైనికోద్యోగులు ఇద్దరూ దీన్ని ఉపయోగించుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయాధారిత రాష్ట్రమని రైతులు ఎరువులు, పురుగు మందుల వినియోగానికి డ్రోన్ల ద్వారా స్ప్రే చేయడంతో తక్కువ సమయంలో పని పూర్తి చేయవచ్చన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఇప్పుడిప్పుడే రాష్ట్రాన్ని వివిధ రంగాల్లో పునర్ నిర్మిస్తున్నామన్నారు. డ్రోన్ల వినియోగంతో అటు- కంపెనీకి, ఇటు- మాజీ సైనికోద్యోగులకు కూడా మంచి జరుగుతుందన్నారు.రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ అతి త్వరలోనే సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంటు-లో ఖాళీలను భర్తీ చేయనున్నారన్నారు. మన డిపార్ట్ మెంట్ కు సంబంధించిన విషయాలు హోమ్ శాఖకు వెళ్లిన వెంటనే హోంశాఖ కార్యదర్శి స్పందిస్తూ పూర్తి చేస్తున్నారన్నారు. మాజీ సైనికోద్యోగులు పిల్లలను పోషించే సమయంలో పెన్షన్ పై జీవితాన్ని నెట్టు-కొస్తున్నారని, ఎక్కువ మంది 35 సంవత్సరాల వయస్సుకే దేశం కోసం సర్వీసు నుంచి డిశ్చార్జి చేస్తున్నారన్నారు. వేరే ఆదాయం పెంచుకునేలా చూసుకోవాల్సిన అవసరం మాజీ సైనికోద్యోగులకు ఏర్పడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అందిపుచ్చు కోవాల్సిన అవసరం వీరిపై ఉందన్నారు. కోరమాండల్ కంపెనీ ఆధ్వర్యంలో దక్ష డ్రోన్స్ ఉచిత శిక్షణ తీసుకుని మరోసారి దేశానికి, రాష్ట్రానికి సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. డ్రోన్స్ ను వ్యవసాయ రంగంలోనే కాకుండా ఎన్నో విధాలుగా ఉపయోగించుకునే అవకాశం ఉందన్నారు. దక్ష డ్రోన్స్ సీఈవో సమీర్ సచిదానంద మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో డ్రోన్ల ద్వారా ఆధునిక వ్యవసాయం చేయడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. మాకు ఇక్కడ అవకాశం కల్పించారని దాన్ని సద్వినియోగం చేసుకుంటామన్నారు. ఆరెంటియస్ టెక్ సర్వీసెస్ ఎండీ ఆదిత్య మనోహర్ మాట్లాడుతూ డ్రోన్ల -టె-క్నాలజీలో మెలుకువలను ఉపయోగించే పద్ధతులను మాజీ సైనికోద్యోగులకు అందిస్తామన్నారు. స్వాగతోపన్యాసం చేసిన సీవోవో కె. శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ డ్రోన్ ల గురించి అవగాహన కల్పించటం, ఔత్సాహికులకు అన్ని విధాలుగా సహకరించే అగ్రగామి సంస్థ ఆరెంటియస్ -టె-క్ సర్వీసెస్ అని వివరించారు. కార్యక్రమంలో సైనిక్ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ పి. సత్య ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా సైనిక సంక్షేమ అధికారిణి డా. కె. కళ్యాణ వీణ, మాజీ సైనికోద్యోగులు, తదితరలు పాల్గొన్నారు.

## ఆశావర్కర్లకు ఆరు నెలల ప్రసూతి సెలవులు

**అమరావతి,ఆగస్ట్ 12(జై భీమ్ న్యూస్):**

ఆశా వర్కర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఆశా వర్కర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం మూడు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. తాజాగా ప్రభుత్వం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది. మొదటి రెండు ప్రసవాల కోసం 180 రోజులు (6 నెలలు) పూర్తి జీతంతో ప్రసూతి సెలవులు ప్రకటించింది. ఆశా వర్కర్ గా పనిచేయడానికి గరిష్ట వయసు 62 సంవత్సరాలుగా నిర్ణయించింది. సంవత్సరానికి నెలవారీ గౌరవ వేతనం 50??? అంటే …5,000 చెల్లింపు చేపట్టనుంది. గరిష్టంగా మొత్తం1,50,000 వరకు చెల్లింపు చేపట్టనుంది. రి-టైర్మెంట్ తరువాత ఆర్థిక భద్రత అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## రెండేళ్లయినా ఒక్క గుంత పూడ్చలే

**కోమటిరెడ్డి కాదు ..కోతల రెడ్డి**
**మాజీమంత్రి ప్రశాంత్ రెడ్డి విమర్శలు**

**హైదరాబాద్,ఆగస్ట్ 12(జై భీమ్ న్యూస్) :**



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మెదడుకు నాలుకకు కనెక్షన్ కట్ అయ్యి మాట్లాడుతున్నారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఏ వేముల ప్రశాంత్‌రెడ్డి ఘాటు-వ్యాఖ్యలు చేశారు. గత రెండు సంవత్సరాలలో ఆర్ అండ్ బి మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కొత్తగా ఒక గుంత పూడిచింది లేదు, ఒక్క ఇటు-క పెర్చింది లేదని విమర్శించారు. ఉట్టి మాటలు పిచ్చి వాగుడు తప్పిస్తే వెంకట్‌రెడ్డికి విషయంపై అవగాహన లేదని, కోమటిరెడ్డి కోతల రెడ్డిగా మారాడని విమర్శించారు. మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విలేఖరులతో ఇష్టాగోష్ఠిలో చేసిన వ్యాఖ్యలపై వేముల ప్రశాంత్ రెడ్డి ఘాటు-గా స్పందించారు. దుబాయ్ పోయి బోటు-లో షికార్లు చేయడం, ఎస్ఎల్‌బిసి పేరు మీద అమెరికా పోయి పార్టీలు చేసుకోవడం తప్ప వెంకటరెడ్డి ఈ రాష్ట్రానికి ఒరగబెట్టింది ఏమి లేదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ఎల్‌బిసి కోమటిరెడ్డి తెలివి తక్కువ తనం వల్లే కూలిందని, ఇప్పటికీ చనిపోయిన వారి శవాలు కూడా బయటకు తీయలేని అసమర్థుడు అంటూ ఘాటు- విమర్శలు చేశారు. ఉప్పల్ - నారపల్లి ఫ్లై ఓవర్ పని కేంద్రం పరిధిలోని అనే జ్ఞానం కూడా వెంకట్ రెడ్డికి లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయినా ఇప్పటికీ ఉప్పల్ ÷-లఫై ఓవర్ పని పూర్తి కాలేదని ప్రశ్నించారు. రీజనల్ రింగ్ రోడ్డు పనులు ఇంకా మొదలు కాలేదని అన్నారు. ఉత్తర భాగం రీజనల్ రింగ్ రోడ్డు ఆర్ఆర్ఆర్ పనులకు సంవత్సరం క్రితం -టె-ండర్లు పిలిచారని, నెల రోజుల్లోనే పనులు మొదలవుతాయని ఆయనే స్వయంగా అన్నారని, అయినా ఇప్పటికీ పనులు మొదలు కాలేదని, దీనికి వెంకట్‌రెడ్డి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. దక్షిణ భాగం ఆర్ఆర్ఆర్ విషయంలోనైతే ఇప్పటికీ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని చెప్పారు. ఈ విషయాలు అసెంబ్లీ సాక్షిగా ఇదివరకే తాను చెప్పానని, వెంకట్‌రెడ్డి మరిచిపోతే రికార్డులు తెప్పించి చూసుకోవాలని సూచించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం చేత కాకపోతే,మంత్రి పదవి నుండి తప్పుకోవాలని అన్నారు. ఇంకోసారి కెసిఆర్ మీద ఇష్టమొచ్చినట్టు- మాట్లాడితే నల్గొండ ప్రజలే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని పిచ్చాసుపత్రికి పంపిస్తారని పేర్కొన్నారు.

## లోక్‌సభను రద్దుచేసి..మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి

**తృణమూల్ ఎంపి అభిషేక్ బెనర్జీ డిమాండ్**

**న్యూఢిల్లీ,ఆగస్ట్ 12(జై భీమ్ న్యూస్):**

గత సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల జాబితాలో అక్రమాలు చోటు-చేసుకున్నాయని

పశ్చిమ్ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మేనల్లుడు, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీ ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలు మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. తప్పులతో కూడిన ఓటర్ల జాబితాను ఉపయోగించే భాజపా అధికారంలోకి వచ్చింది. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షాలు ఇలాగే ఎన్నికయ్యారు. లోక్‌సభను రద్దు చేసి కొత్తగా ఎన్నికలు నిర్వహించాలి. అవసరమైతే నేను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నా. తృణమూల్‌తో పాటు- ప్రతిపక్ష ఎంపీలందరూ అందుకు సిద్ధమే' అని బెనర్జీ పేర్కొన్నారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో ఓటర్ జాబితాలు సరిగ్గానే ఉన్నాయని.. బెంగాల్, బిహార్‌లో మాత్రమే తప్పుగా ఉన్నాయని ఈసీ ఎలా చెబుతుందని ప్రశ్నించారు. బిహార్‌లో న్యాయబద్ధంగా ఎన్నికలు జరిగితే భాజపా ఓడిపోతుందని వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్‌ను నిర్వహించాలనుకుంటే ముందుగా లోక్‌సభను రద్దు చేయాలన్నారు. ఆ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్‌ను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయనేందుకు విపక్షాలు ఆధారాలు కూడా చూపించాయన్నారు. ఎన్నికల సంఘాన్ని భాజపా ఎందుకు వెనకేసుకొస్తోందని ప్రశ్నించారు. భాజపా, కేంద్ర ఎన్నికల సంఘం కుమ్మక్కయి ఎన్నికల్లో భారీ మోసానికి పాల్పడ్డాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కొద్ది రోజులుగా సంచలన ఆరోపణలు చేస్తున్నారు. 'ప్రజాస్వామ్యం వినాశనమైంది' పేరుతో ఇండియా కూటమి నేతలకు ఆయన ప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. ఓటు- చోరీకి వ్యతిరేకంగా ఒక వెబ్‌పేజీని ప్రారంభించి, అవకతవకలు గుర్తిస్తే ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. అందులో భాగంగా సోమవారం విపక్షం నిరసన ర్యాలీ నిర్వహించింది. దీన్ని అడ్డుకున్న దిల్లీ పోలీసులు ఎంపీలను అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత వారిని విడుదల చేశారు.







# రావు బహద్దూర్‌గా సత్యదేవ్

'కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో స్టార్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు వెంకటేశ్ మహా చాలా రోజుల తర్వాత తన కొత్త సినిమాను ప్రారంభించాడు. వెంకటేశ్ మహా దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం రావుబహదూర్. ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ -టైటిల్‌తో పాటు- ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఇందులో సత్యదేవ్ రావు బహదుర్ అనే జమిందార్ పాత్రలో కనిపించబోతున్నట్లు- తెలుస్తుంది. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్-టైనమెంట్స్ బ్యానర్‌లపై అనురాగ్ రెడ్డి, చింత గోపాలకృష్ణ రెడ్డి, శరత్ చంద్ర నిర్మించబోతున్నారు. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. సత్యదేవ్ వృద్ధుడి పాత్రలో ఉండగా.. అతడి చూట్టు- చిన్నపిల్లలు ఉండడం చూడవచ్చు. ఈ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది.

# విడుదలకు ముందే కూలీ కలెక్షన్ల రికార్డు

రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో విడుదలవుతున్న చిత్రం 'కూలీ' విడుదలకు ముందే రికార్డులను సొంతం చేసుకుంది. తాజాగా ప్రీ బుకింగ్స్ ఓపెన్ చేయడంతో టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. దీంతో ఓవర్సీస్‌లో రికార్డు నమోదైంది. విడుదలకు రెండు రోజుల ముందే 'కూలీ' రెండు మిలియన్ల క్లబ్‌లో చేరిపోయింది. ప్రీమియర్స్‌లోనే ఈ స్థాయిలో వసూళ్లు సాధించిన మొదటి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. 2016లో రజనీకాంత్ నటించిన 'కబాలి' నార్త్ అమెరికాలో విడుదలకు ముందే 60 వేల డాలర్లు వసూళ్లు చేసిన మొదటి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇప్పుడు మళ్లీ తొమ్మిదేళ్ల తర్వాత ఆయన రికార్డును ఆయనే బ్రేక్ చేశారు. సూపర్‌స్టార్ రికార్డును బ్రేక్ చేయడం మళ్లీ ఆయనకే సాధ్యమని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన 'కూలీ' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. నాగార్జున, ఆమిర్‌ఖాన్, ఉపేంద్ర, శ్రుతిహాసన్, సత్యరాజ్, సౌబిన్‌షాహిర్, మహేంద్రన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించారు. తాజాగా విడుదల చేసిన పాటలు, -ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. 'కూలీ'తో లోకేశ్ మరో సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించాడంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

# నిరంతరాయంగా కాంతారా-2 చిత్రీకరణ




## కొన్ని ప్రమాదాలు యాధృచ్ఛికమన్న నిర్మాత

కన్నడ మూవీగా విడుదలై పాన్ ఇండియా స్థాయిలో ఆదరణ దక్కించుకున్న చిత్రం 'కాంతారా' ఇప్పుడు ప్రీక్వెల్‌గా రిషబ్‌శెట్టి 'కాంతారా: చాప్టర్1' రూపొందిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. 'కాంతార2' మొదలైనప్పటి నుంచి వరుస ప్రమాదాలు, షూటింగ్‌కు అడ్డంకులు తలెత్తుతున్న సంగతి తెలిసిందే. ఇదేమైనా శాపమా? అంటూ కన్నడ ఇండస్ట్రీలో టాక్ మొదలైంది. దీనిపై చిత్ర నిర్మాత చలువే గౌడ స్పందించారు. సినిమాకు ఏర్పడిన అవరోధాలపై స్పందించారు. సినిమా షూటింగ్ సందర్భంగా దురదృష్టవశాత్తూ చోటు- చేసుకున్న సంఘటనలపై స్పష్టత ఇవ్వాలనుకుంటున్నా. సెట్‌లో ఒకే ఒక అగ్ని ప్రమాదం జరిగింది. మిగిలినవన్నీ సినిమాకు సంబంధం లేనివని అన్నారు. 2024 నవంబరులో కర్ణాటకలోని కొల్లూరు వద్ద జరిగిన ప్రమాదంలో చిత్ర బృందం గాయాలతో బయటపడింది. అలాగే 2025 జనవరిలో సెట్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు- చేసుకుంది. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ఆ తర్వాత ఇటీవల రిషబ్ శెట్టి సహా కొంతమంది టీమ్ సభ్యులు త్రుటిలో పడవ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. కెమెరాలు, ఇతర పరికరాలు నీటిపాల య్యాయి. ము ఎక్కువగా దట్టమైన అటవీ ప్రాంతంలో చిత్రీకరణలు జరిపాం. ఉదయం 4 గంటలకు నిద్రలేచి, 4.30 కల్లా రెడీ అయి, షూటింగ్ స్పాట్‌కు వెళ్లిపోయే వాళ్లం. ఎట్టి పరిస్థితుల్లో ఉదయం 6 గంటలకు చిత్రీకరణ మొదలైపోయేది. 80 శాతం సినిమాను నిజమైన ప్రదేశాల్లోనే తెరకెక్కించాం. ఆ షూటింగ్ లొకేషన్స్ అన్నీ నగరానికి వందల కిలో మీటర్ల దూరంలో ఉన్నాయి. దీనికి తోడు వాతావరణం ఇబ్బంది పెడుతూనే ఉండేది. సమయం వృథా కాకూడదని కొన్ని యాక్షన్ సీక్వెన్స్‌ను వర్షంలోనే తీశాం. వివిధ కారణాల వల్ల షూటింగ్ ఆలస్యమవుతుంటే ఎవరికైనా కోపం వస్తుంది. అయితే, దీనికి ఎవరో ఒకరిని బాధ్యులను చేయలేం. కానీ, వచ్చి ఫుటేజ్ చూసిన తర్వాత మేము సమయాన్ని వృథా చేయలేదని పించిందని అన్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ అక్టోబరు 2న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది.




# సతీలీలావతి చిత్రం పెళ్లిపాట విడుదల

లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సతీ లీలావతి'కి తాతినేని సత్య దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సినిమా నుంచి పెళ్లిపాటను టీమ్ విడుదల చేసింది. 'ఓరి పిల్లా..చిత్తూరు పిల్లా..' అంటూ సాగే ఈ పాటకు వనమాలి లిరిక్స్ అందించగా.. నూతన్ మోహన్, కృష్ణ తేజస్వీ ఆలపించారు. మిక్కీ జే మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM